AKANDA BHOOMI
RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 140 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 30-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




యువ రచయిత సూరాడ ప్రసాద్‌కు మంత్రి నారా లోకేశ్ అభినందనలు



మమ్మల్ని పట్టుకోలేరు... బీజేపీ ఎంపీ రఘునందన్ కు మరోసారి బెదిరింపులు

## ఆన్ లైన్ మోసాలు పెరిగాయి...
# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### వారికి కావాల్సింది మనుస్మృతే..

విజయవాడలో 'సురక్షా 360' కార్యక్రమాన్ని ప్రారంభించిన హోంమంత్రి అనిత

సీసీ కెమెరాల ఏర్పాటుతో రాష్ట్రంలో నేరాలు తగ్గాయన్న మంత్రి

టెక్నాలజీ వాడకంలో ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ముందుందని ప్రశంస

ప్రతి గ్రామం, వీధి నిఘా నీడలోకి తీసుకురావడమే లక్ష్యమని వెల్లడి



"గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, వాట్సాప్ సందేశాలు, మిగతా 2లో

## గిన్నిస్ బుక్‌లోని
# బాబు మోసాలు, దుర్మార్గాలు
### రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోంది

ప్రజలకు ఎన్నికల వేళ హామీలను ఎంత తేలికగా ఇచ్చారో.. వాటిని అంతే తేలికగా ఇప్పుడు చంద్రబాబు కొట్టేస్తున్నారని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

ఏడాదిలోనే ప్రజావ్యతిరేకతను కూటమి ప్రభుత్వం మూట కట్టుకుందని.. అందుకే బాబు మెడలు వంచడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారాయన.



ప్రజలకు ఎన్నికల వేళ హామీలను ఎంత తేలికగా ఇచ్చారో.. వాటిని అంతే తేలికగా ఇప్పుడు చంద్రబాబు కొట్టేస్తున్నారని వైఎస్సార్‌సీపీ స్టేట్ మిగతా 2లో

## తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడు ఎవరు?




- తెలంగాణ రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు నియామకానికి సమయం ఆసన్నమైంది.
- మరికొద్ది రోజుల్లో తెలంగాణ బీజేపీకి నూతన అధ్యక్షుడు రాబోతున్నారనేది ప్రస్తుతం చర్చనీయాంశమైంది.
- మరో మూడు నెలల్లోపే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న తరుణంలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిపై అధిష్టానం తీవ్రంగా దృష్టి సారించింది

## ఇది మా
# ప్రభుత్వ ఘనతే

గచ్చిబౌలి-కొండాపూర్ ఫ్లైఓవర్ ప్రారంభం
ధైర్యంగా ప్రశ్నించే జర్నలిస్ట్ స్వేచ్ఛ : కేటీఆర్
ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
ఫ్లైఓవర్‌కు కాంగ్రెస్ నేత పీజేఆర్ పేరు ఖరారు
ఇది తమ ప్రభుత్వ ఘనతేనన్న మాజీ మంత్రి కేటీఆర్
ఎస్ఆర్డీపీ కింద 36 ఫ్లైఓవర్లు మేమే కట్టామన్న కేటీఆర్
మిగిలినవి పూర్తి చేయాలంటూ కాంగ్రెస్‌పై సెటైర్లు




రాష్ట్రంలో రాబోయే ఐదు నుండి పది సంవత్సరాలకు ఏర్పడనున్న విద్యుత్తు డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

ప్రజాభవన్‌లో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, జెన్ కో డైరెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష సమావేశం నిర్వహించారు.

2023 లో మార్చ్?లో వచ్చిన 15,497 మెగావాట్ల పీక్ డిమాండ్, 2025 మార్చిలో వచ్చిన 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని 2029-30 సంవత్సరం నాటికి ఎంత మేరకు విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది,

అదే విధంగా 2030 -35, అలాగే 2047 సంవత్సరాలకు ఏర్పడే విద్యుత్తు డిమాండ్ కు అనుగుణంగా వివిధ మార్గాల్లో విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలపై ప్రణాళికలను సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు.

వీటితోపాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యూచర్ సిటీ, మూసీ నదీ పునర్జీవనం, రాష్ట్రంలో పెరుగుతున్న పరిశ్రమలు, వ్యవసాయ వినియోగం, మారిన జీవన ప్రమాణాలకు అనుగుణంగా పెరగనున్న విద్యుత్ వినియోగం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు అంచనాలు రూపొందించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు

రాష్ట్రంలో సుమారు 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల పాటు ఉచిత విద్యుత్ ను అందిస్తుందని, ఇందుకు గాను ఆర్థిక శాఖ ద్వారా విద్యుత్ సంస్థలకు సంవత్సరానికి రూ. 12,500 కోట్లు చెల్లింపులు జరుగుతున్నాయన్నారు.

## విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా
# ఉత్పత్తి చేయండి
### డిమాండ్‌కు తగ్గట్టుగా విద్యుదుత్పత్తి ఉండాలి
### అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష
### ఫ్లోటింగ్ సోలార్ కోసం సమన్వయ కమిటీని ఏర్పాటుచేయాలి




రాష్ట్రంలో రాబోయే ఐదు నుండి పది సంవత్సరాలకు ఏర్పడనున్న విద్యుత్తు డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ప్రజాభవన్‌లో మిగతా 2లో

## అంతరిక్షంలో 'భారత్ మాతా కీ జై'..



- శుభాంశు శుక్లాతో మాట్లాడిన ప్రధాని మోదీ!
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా
- శుక్లాతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోదీ

భారత అంతరిక్ష రంగంలో ఒక నూతన అధ్యాయం ఆరంభమైంది. భారత వాయుసేన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా అంతర్జాతీయ మిగతా 2లో

## అధ్యక్షుడిగా పనిచేయడం ఆషామాషీ కాదు

అధ్యక్ష పదవిని ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు.



అధ్యక్ష పదవిని ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ పదవిలో ఉండటం చాలా ప్రమాదకరమని ఆయన తెలిపారు. వైట్‌హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మిగతా 2లో

## చాలా వెతికాం.. కనిపిస్తే కథ ముగించేవాళ్లం!

ఇజ్రాయెల్ మరోసారి సంచలన ప్రకటన చేసింది. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ కోసం చాలా వెతికామని, ఆయన కనబడితే కచ్చితంగా చంపేవాళ్లమని అంగీకరించింది.



ఇజ్రాయెల్ మరోసారి సంచలన ప్రకటన చేసింది. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ కోసం చాలా వెతికామని, మిగతా 2లో

## ఎమర్జెన్సీని తలపించేలా చంద్రబాబు పాలన



- కూటమి సర్కార్‌పై మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.
- ఎమర్జెన్సీని తలపించేలా చంద్రబాబు పాలన ఉంది అని ఆరోపించారు. మిగతా 2లో

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై నేడు అధికారులతో చంద్రబాబు సమీక్ష

ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు 'సూపర్ సిక్స్' లో మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది.

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి కల్పించే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో అధికారులతో చర్చించారు.

పథకం అమలుతో పెరిగే ఆక్యుపెన్సీకి తగ్గట్టు బస్సులు సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు కొత్త బస్సులు కొనడం గానీ, అవసరమైతే అద్దెకు తీసుకోవడం గానీ చేయాలని సీఎం సూచించారు

రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నా... ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని... అదే సమయంలో ప్రజాధనం సద్వినియోగం కావాలని, ప్రతీ రూపాయి విలువైనదేనని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు

## ఆర్థికంగా భారమైనా ఆగస్ట్
# 15 నుంచే అమలు
### ఎన్నికల వేళ సూపర్ సిక్స్ హామీలు
### హామీల అమలుకు కసరత్తులు చేస్తున్న కూటమి ప్రభుత్వం

ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు 'సూపర్ సిక్స్' లో మరో పథకం అమలుకు కూటమి ప్రభుత్వం తుది కసరత్తు చేస్తోంది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఈ ఏడాది ఆగస్ట్ 15 నుంచి కల్పించే అంశంపై ముఖ్యమంత్రి మిగతా 2లో



## ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత జగన్‌కు లేదు



- ఆ అర్హత జగన్‌కు లేదు.. మంత్రి నిమ్మల షాకింగ్ కామెంట్స్
- పాలకొల్లు నియోజకవర్గంలో జల జీవన్ మిషన్ పథకం పనులకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేశారు. మిగతా 2లో

అఖండ భూమి

సోమవారం 30-06-2025

# ప్రజల విశ్వాసం, నమ్మకంతోనే సుస్థిర ప్రభుత్వం, సుపరిపాలన : ప్రత్తిపాటి

జనం మనసుల్లో విషబీజాలు నాటడమే వైసీపీ ధ్యేయం..

**చిలకలూరిపేట జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏడాదిలో కూటమిప్రభుత్వం సాధించిన ప్రగతి... ప్రజలకు అందించిన సంక్షేమపథకాలు... వైసీపీ కుట్ర రాజకీయాలను సమర్థవంతంగా తిప్పికొట్టడంపై టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు. పరిశీలకులకు దిశానిర్దేశం చేశారు. ఆదివారం మంగళగిరిలోని తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొనడం జరిగింది. కూటమిప్రభుత్వం ఏడాదిలో ప్రజలకు అందించిన సంక్షేమం... రాష్ట్రప్రగతిని ప్రజలకు తెలియచేయాలని, ప్రత్యర్థులు పనిగట్టుకొని చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని చంద్రబాబు సూచించారు. ప్రజల మనసుల్లో విషబీజాలు నాటడమే ధ్యేయంగా వైసీపీ చేస్తున్న కుట్ర రాజకీయాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని, చేసిన



మంచిని తెలియచేయాలని చంద్రబాబు స్పష్టం చేయడం జరిగింది. ప్రజల ఆకాంక్షలు, ఆలోచనలకు అనుగుణంగా పనిచేసి, వారి మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించాలని, వారు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అధినేత సూచించారు. సమర్థవంతమైన పాలన కావాలంటే స్థిరమైన ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కువకాలం కొనసాగాలని చంద్రబాబు తెలియచేశారు. త్వరలోనే




ఇంటింటి ప్రచారం నిర్వహించి, నమ్మి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని చంద్రబాబు స్పష్టం చే యడం జరిగింది. అధినేత ఆదేశాలు..సూచనలు గౌరవిస్తూ, ఇకపై ప్రభుత్వం.. పార్టీ బలోపేతంపై మరింత దృష్టిసారిస్తాను." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒకప్రకటనలో తెలిపారు.

# న్యాయమా నీవెక్కడ ?

హ్యూమన్ రైట్స్ ని ఆశ్రయించిన విలేఖరి దాసు.

న్యాయం చేయండి.

**ఆలమూరు, జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండలం చొప్పెల్ల గ్రామంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వెనుక డోర్ నెంబర్ 4-165/1 గల ఇంటిలో విలేఖరి యర్రంశెట్టి ఏసుదాసు కుటుంబం గత 34 సంవత్సరాలుగా స్థిర నివాసము ఉంటున్నారు. తన ఇంటిని రిపేర్లు నిమిత్తం తన ఇంటి ప్రహరీ లోపల నుండి తూర్పు వైపు 34 సంవత్సరాలుగా వెళుచున్న రోడ్డు మార్జిన్ లో దారి ఏర్పరచుకుంటున్నారు. అయితే సంబంధం లేని కొంతమంది వ్యక్తులు 20.6.2025 మధ్యహ్నం గునపాలతో తవ్వి నాశనం చేశారు. ఇదేమిటి అని అడగగా మా ఇంటి ఆడవాళ్లపై దురుసుగా ప్రవర్తించారని, దౌర్జన్యంగా తవ్వి నాశనం చేశారని ఏసుదాసు వాపోయాడు. అడిగేవారు లేక నాయకులు చుట్టు అధికారుల చుట్టూ పోలీస్ శాఖను ఆశ్రయించానని దీనిపై ఇంతవరకు చర్యలు చేపట్టినట్టుగా ఎవరు తెలియపరచలేదని న్యాయం జరిగే వరకూ పోరాడుతానని మానవ హక్కులకు భంగం కలగకుండా చూడాలని అందుకోసం ఎంత దూరమైనా వెళ్తానని ఏసుదాసు తెలిపారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ వైస్ చైర్మన్ గారపాటి శ్రీనివాస్ కి తన ఇంటిని పరిశీలించమని ఇంటి దస్తావేజుల పత్రాలతో పాటు వినతి పత్రాన్ని అందించి న్యాయం చేయమని కోరారు. నా ఇల్లు తూర్పు,దక్షిణం రోడ్డు కార్నర్ బిట్ అని డాక్యుమెంట్ పరిశీలించి హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ వాస్తవాలను వెలుగు చూసి న్యాయాన్ని బ్రతికించాలని కోరారు. అంతేకాకుండా దౌర్జన్యకారుల నుండి మాకు ప్రాణాపాయం కూడా ఉందని,మాకు రక్షణ కల్పించాలని,దౌర్జన్యానికి పాల్పడిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఇంటి యజమాని ఏసుదాసు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ వైస్ చైర్మన్ గారపాటి శ్రీనివాస్ కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. వెంటనే స్పందించిన గారపాటి పై అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని శ్రీనివాస్



ఏసుదాసుకి హామి ఇచ్చారు.

# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సారథి ఎవరు...?



పార్టీ అధిష్టానమే నిర్ణయమా...

నేడు షెడ్యూల్.. జూలై 1న ఫైనల్

అధ్యక్ష పీఠం కోసం ఆశావహుల క్యూ...

సుజనా, పార్థసారథి, మాధవ్ యత్నం..

రేసులో మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి...

పురందేశ్వరి కొనసాగింపుపైనా చర్చ.

**రంగారెడ్డి జూన్ 29 అఖండ భూమి న్యూస్ ప్రతినిధి:** బీజేపీ రాష్ట్ర సారథి ఎవరు?. పార్టీ పగ్గాలు ఎవరికి దక్కుతాయి." ఇదీ.. రాష్ట్ర బీజేపీ నేతలు, కార్యకర్తల్లో గత కొన్ని రోజులగా జరుగుతున్న చర్చ. ఎట్టకేలకు ఈ చర్చకు ముగింపు పలుకుతూ అధ్యక్ష ఎన్నిక ప్రక్రియపై రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ శనివారం విజయవాడలో ప్రకటన చేశారు. ఆదివారం(29వ తేదీ) షెడ్యూల్ విడుదల చేస్తామని, 30న నామినేషన్లు స్వీకరించి అదే రోజు సాయంత్రానికి ఉపసంహరణ గడువు విధిస్తామని చెప్పారు. జూలై 1న రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుందన్నారు. అదే రోజు సాయంత్రం నూతన అధ్యక్షుడి పేరు వెల్లడిస్తామని చెప్పారు. అయితే, ఈ ఏడాది జనవరి ఆఖర్లో జరగాల్సిన బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ పార్లమెంటు సమావేశాలు, పహల్గాం ఉగ్రదాడి తదితర కారణాలతో వాయిదా పడింది. దేశవ్యాప్తంగా పది రాష్ట్రాల అధ్యక్షులతోపాటు జాతీయ అధ్యక్షుడిని కూడా తాజాగా ఎన్నుకోనున్నారు. 2023, జూలైలో రాష్ట్ర బీజేపీ సారథ్యం చేపట్టిన దగ్గుబాటి పురందేశ్వరిని కూడా మార్చబోతున్నట్లు పార్టీలో కొందరు చెబుతుండగా ఆమెను కొనసాగించే అవకాశం లేకపోలేదనే వారూ ఉన్నా రు.గత సెప్టెంబరు నుంచి నవంబరు వరకు పార్టీ సభ్యత్వం పూర్తి చేసి గ్రామ, వార్డు, మండల కమిటీలు పూర్తి చేశాక జిల్లాల అధ్యక్షుల నియామకం కూడా పూర్తి అయింది. మరో వైపు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా కొత్త వ్యక్తిని జాతీయ నాయకత్వం నియమించడం దాదాపు ఖరారైనట్లు భావిస్తున్నారు. ఈ క్రమంలో సుమారు పది మంది వరకు ఆశావాహులు పార్టీ అధ్యక్షుడి పదవి కోసం పోటీ పడుతున్నారు. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థ సారథి, విశాఖకు చెందిన మాజీ ఎమ్మెల్సీ మాధవ్, అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్లు ప్రముఖంగా ప్రచారంలో ఉన్నాయి. ప్రస్తుత అధ్యక్షురాలి సామాజిక వర్గానికి చెందిన సుజనా చౌదరికి అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుందని, పార్టీకి నిధుల కొరత కూడా ఉండబోదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అయితే, బీసీ వర్గానికి అవకాశం ఇవ్వాలనే వాదనతో పార్థసారథి పేరు ప్రచారంలోకి వచ్చింది. తెలంగాణకు చెందిన ఒక రాజ్యసభ సభ్యుడు సారథి కోసం జాతీయ స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇక, రాయల సీమకు చెందిన బీసీ నాయకుడికి మంత్రి(సత్య కుమార్) పదవి, రెండు రాజ్యసభకు సీట్లు కూడా బీసీ(ఆర్. కృష్ణయ్య, పాకా సత్యనారాయణ)లకే ఇచ్చినందున మరో బీసీ నేతకే రాష్ట్ర అధ్యక్షుడి పదవి ఇస్తారా.? అనే చర్చ కూడా నడుస్తోంది. అదే ప్రామాణికతను పాటిస్తే ఉత్తరాంధ్ర నుంచి పీవీఎన్ మాధవ్ లాంటి వారిని పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉందని సీనియర్ నాయకులు భావిస్తున్నారు. ఇప్పటికే పార్టీ ముఖ్యులతో చర్చించి అభిప్రాయాలు తీసుకున్న రాష్ట్ర పార్టీ సహ ఇన్‌చార్జి శివప్రకాశ్‌కు కొందరు ఆశావాహులు తమకు అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిసింది. అయితే, బీజేపీ జాతీయ నాయకులు మాత్రం ఎవరికీ ఎలాంటి హామీ ఇవ్వడం లేదు. మరోవైపు రాష్ట్ర మంత్రి సత్య కుమార్ మూడు రోజులుగా ఢిల్లీలోనే మకాం వేయడం గమనార్హం. ఇదిలావుంటే, సీమకు చెందిన మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి గత ఎన్నికల్లో రాజంపేట నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత ఆయనకు ఎలాంటి పదవీ దక్కలేదు. వైసీపీని కట్టడి చేసేందుకు, రెడ్డి సామాజిక వర్గాన్ని ఆకర్షించేందుకు కిరణ్‌కుమార్ వంటి వారికి అవకాశం ఇచ్చే చాన్స్ లేకపోలేదని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతుండడం గమనార్హం.

# పల్లెపోరుపై వీడిన ఉత్కంఠ...

సెప్టెంబర్ 30లోపు సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాన్న హైకోర్టు

గ్రామాల్లో మొదలైన సందడి..

బీసీ రిజర్వేషన్లపై సర్వత్రా ఉత్కంఠ..

మూడు నెలల్లో సర్పంచ్..






**రంగారెడ్డి జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** మూడు నెలల్లో సర్పంచ్ ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. ఈ మేరకు ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలతోపాటు సర్పంచ్ ఎన్నికలు కూడా నిర్వహించాల్సి ఉన్నా జాప్యం జరుగుతోంది. ఈ నేపథ్యంలో హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. అయితే గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన రిజర్వేషన్‌లు కొనసాగుతాయా? లేక కొత్తగా చేస్తారా? అనేది తేలాల్సి ఉంది.ముందుగా పంచాయతీలకు. గతేడాది ఫిబ్రవరిలో పంచాయతీ, జూలైలో ఎంపీటీసీ, జడ్పీటీసీలు, ఈ యేడాది జనవరిలో మున్సిపాలిటీ పాలవర్గాల పదవీ కాలం ముగిసింది. అన్నింటికీ ఎన్నికలు నిర్వహించడానికి ఇప్పటికే ప్రభుత్వం సిద్ధం అవుతోంది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 30లోపు గ్రామ పంచాయతీ పాలక వర్గాలకు ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికలకు రెడీ అవుతోంది. అయితే ముందుగా పంచాయతీలకు, ఆ తర్వాత పార్టీ గుర్తుల మీద జరిగే స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. పోరుకు సిద్ధమవుతున్న రాజకీయ పార్టీలు హైకోర్టు తీర్పుతో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలతోపాటు, సీపీఎం, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలు కూడా ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నాయి. ఇందుకోసం అధికార కాంగ్రెస్ పార్టీలోని మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీలోని కీలక నాయకులు ఇప్పటికే ఆశావహులకు దిశానిర్దేశం చేశారు. ఇప్పటికే గెలుపు గుర్రాలను దాదాపు ఖరారు చేసి పోరుకు సిద్ధంగా ఉండాలని సంకేతాలిచ్చారు. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ కూడా గత ఎన్నికల మాదిరిగానే మెజార్టీ స్థానాలపై కన్నేసింది. బీజేపీ కూడా స్థానిక పోరుకు సిద్ధమవుతోంది. బలమైన అభ్యర్థులను బరిలో దింపి విజయం సాధించే పనిలో ఆ పార్టీ నాయకత్వం ఉంది. సీపీఎం, సీపీఐ పార్టీల ప్రభావం ఉన్న ప్రాంతాల్లో బలమైన అభ్యర్థులను బరిలో దింపే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బరిలోకి దిగడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఆశావహులు సై అంటున్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేనా! స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్‌ల అంశంపై అన్ని రాజకీయ పార్టీల్లో చర్చ సాగుతోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు జరుగుతుందా? లేదా? అని ఉతంఠ నెలకున్నది. బీసీ రిజర్వేషన్ పార్లమెంట్‌లో చట్టం కాలేదు కాబట్టి ఈసారి అమలువుతుందో లేదో.. అయితే ఎంత మేరకు ఇస్తారో అనేది చర్చ మొదలైంది. అయితే పార్టీలే తాము ఇచ్చే టికెట్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్



కేటాయించే ప్రతిపాదన కూడా వస్తోంది. గత ఎన్నికలకు ముందు చేసిన చట్టం ప్రకారం రిజర్వేషన్ రెండు విడుతలుగా ఉంటుంది. ప్రస్తుతం ఆ చట్టంపై ఎలాంటి మార్పు జరగలేదు. దీంతో గత ఎన్నికల్లో ఉన్న రిజర్వేషనే ఇప్పుడు కూడా అమలయ్యే అవకాశం ఉంటుందని రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. సర్వం సన్నద్ధం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం కసరత్తు పూర్తి చేసింది. ఎలక్షన్ కమిషన్ ఎప్పుడు నోటిఫికేషన్ విడుదల చేసినా ఎన్నికలు నిర్వహించేందుకు వీలుగా జిల్లా వ్యాప్తంగా అధికార యంత్రాంగం ఇప్పటికే సిద్ధమైంది. గ్రామపంచాయతీలు, వార్డులవారీగా ఓటర్ల జాబితాలతోపాటు పోలింగ్ కేంద్రాల గుర్తింపు, మ్యాపింగ్‌ను అధికారులు పూర్తి చేశారు. బ్యాలెట్ బాక్స్‌లను సిద్ధం చేశారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణకు కూడా సంసిద్ధులయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని గుర్తించడంతోపాటు ఇప్పటికే ఆర్వో, ఏఆర్వో, పీవో, ఏపీవోలకు శిక్షణ ఇచ్చారు. ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ బాక్స్‌లను ఆయా మండలాలకు ఇప్పటికే తరలించారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే కార్యాచరణ కొనసాగించేందుకు వీలుగా ఏర్పాట్లు పూర్తి చేశారు.

## అనారోగ్యంతో మూలస్థానం వివోఏ దొండపాటి సువర్ణ మృతి



**ఆలమూరు, జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని మూలస్థానం అగ్రహారంలో డ్వాక్రా సంఘాల వివోఏగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న దొండపాటి సువర్ణ(45) అనారోగ్యా నికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శనివారం మృతి చెందారు. ఆమెకు భర్త,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.ఎంపిడిఒ ఏ.రాజు, ఎపిఎం ధనరాజు తదితరులు సంతాపం తెలిపి మృతురాలి కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు.

## వృద్ధులకు, మానసిక వికలాంగులకు 4 రోజుల ముందుగానే ఇంటి వద్దకు రేషన్ బియ్యం పంపిణీ



**యర్రగొండపాలెం జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వృద్ధులకు, వికలాంగులకు మరియు మానసిక వికలాంగులకు 4 రోజుల ముందుగానే ఇంటి వద్దకు రేషన్ బియ్యం పంపిణి కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం మండలం వెంకటాద్రిపాలెం గ్రామం రేషన్ షాప్ నంబర్ - 25 డీలర్ లబ్ధిదారుల ఇంటికి వెళ్లి రేషన్ బియ్యం అందజేశారు.

## చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి



**కాట్రేనికోన జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండలం గచ్చ కాయల పోర గ్రామానికి చెందిన ముదే సుబ్బారావు ఆది వారం రాత్రి 1గంటకు చేపల వేట కు అల్లి పత్ర కు వెళ్ళాడు.. ఉదయం రాక పోవడం తో పత్ర భూమి లో కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు గలింపు చర్యలు చేపట్టారు.. పత్ర భూమి లో చేపల కోసం వల వేసి... చేతిలో వల తాడు తో పాటు, చేప సంచి తో శవమై కనిపించడం తో 7 కుటుంబ సభ్యులు బోరు న విల పిస్తున్నారు. ఈ యన కు భార్య లక్ష్మి తో పాటు ముగ్గురు అమ్మాయి లు, ఇద్దరు అబ్బాయి లు ఉన్నారు. సుబ్బారావు చేప ల వేటకు వెళ్లి ప్రమాదవ శాత్తు మృతి చెందడం పై పోలీసులకు, రెవిన్యూ అధికారులు, మత్స్య శాఖ అధికారులకు కుటుంబ సభ్యులు పిర్యాదు చేసారు..

## చెయ్యేరు నేతాజీ నగర్ లో త్రాచుపాము హల్ చల్



**కాట్రేనికోన జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు పాములు ఇళ్లల్లోకి,దుకాణాలల కి చేరుతున్నాయి.తాజాగా చెయ్యేరు గ్రామ పంచాయతీలు శివారు నేతాజీ నగర్ చెందిన సామంతకుర్తి దానయ్య ఇంటి ఆవరణలో సుమారు ఏడు అడుగులు త్రాచుపాము ప్రవేశించి భయభ్రాంతులకు గురిచేసింది.పాములు తమ ఆవాసాలను వదిలి జన ప్రాంతాల్లోకి చొరబడుతున్నాయి.స్నేక్ క్యాచర్ గణేష్ వర్మకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని పామును సీసాలోకి బంధించి నిర్జన ప్రదేశంలో వదిలి పెట్టాతాన్నారు,ఇటీవల కురుస్తున్న వర్షాలు కారణంగా పాములు ఇళ్లల్లోకి ప్రవేశించే అవకాశం ఉందని అయితే వాటిని చంపవద్దని ఆయన కోరారు.

## ఈరోజు మంగళ గిరి టిడిపి కేంద్ర కార్యాలయం లో సీఎం చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా పాల్గొన్నారు



**జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర మంత్రులు ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పార్టీ జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ ఇన్?ఛార్జులతో నిర్వహించిన ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు నాయుడు మరియు మంత్రి లోకేశ్ పార్టీ నేతలకు వివిధ విషయాలు పై దిశానిర్దేశం చేశారు కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జులై 2 నుంచి సుపరిపాలనలో తొలిఅడుగు పేరిట నిర్వహించనున్న ఇంటింటి ప్రచారం పార్టీ భవిష్యత్తు కార్యాచరణ పార్టీ సంస్థాగత ఎన్నికల నిర్మాణంలపై ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు టీడీపీ నేతలకు వివరించారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై నిర్వహించవలసిన ప్రచారం ప్రజా సమస్యలు నిరంతరం సేకరించడం వాటిని పరిష్కరించడం, ప్రతిపక్ష పార్టీల ఆరోపణలను తిప్పి కొట్టడం వంటి అంశాలపై టీడీపీ నేతలకు చంద్రబాబు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది

## గ్రామ కమిటీల ఎన్నిక



**జి.మాడుగుల, జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలంలోని ఎనిమిది పంచాయతీలలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీల సంస్థ గత ఎన్నికలను జి .మాడుగుల మండల పార్టీ పరిశీలికులు ఎస్. ఏ .రెహమాన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. 1 కె. కోడాపల్లి 2 కుంభీడిసింగి. 3 వంతాల. 4 పెద్దలోచలి. 5 సొలభం.6 గడుతూరు. 7 గేమ్మెలి. 8 వంజరి పంచాయతీలలో ఏకగ్రీవంగా గ్రామ కమిటీలను ఎన్నుకోవటం జరిగింది ఈ కార్యక్రమంలో, జి మాడుగుల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు లొంబోరి అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షులు వంతల కొండలరావు, ప్రధాన కార్యదర్శి కిముడు కళ్యాణం, ఈస్ట్ సెల్ ఉపాధక్షుడు సోమెలి చిట్టిబాబు,ఎస్. నాగబ్బాయి ,వి. చిరంజీవి నాయుడు, ఎల్. బాలయ్య దొర, కె .బీంబాబు, కె.నితిన్ ,ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, జిల్లా, మండల, గ్రామ అనుబంధ సంఘాల సభ్యులు, యూనిట్, బూత్, సభ్యులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్



**బొమ్మలరామారం జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని మాచిన పల్లి గ్రామానికి చెందిన పొట్ట బాల నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత కాంగ్రెస్ నాయకుల ద్వారా బాల నరసయ్య నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీర్ల ఫౌండేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాల్ నర్సయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

అఖండ భూమి

సోమవారం 30-06-2025

## పాల సంఘం చైర్మన్ గా ఎన్నికైన టిడిపి నాయకులు సాంబిరెడ్డి





**ఆలేరు జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా పాలేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీకృష్ణ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఈ ఎన్నికలలో నూతన డైరెక్టర్లుగా మొరిగాడి అశోక్ , మల్ రెడ్డి సాంబి రెడ్డి, పంతం కృష్ణలు గెలుపొందగా నూతన అధ్యక్షుడిగా డైరెక్టర్లు మల్ రెడ్డి సాంబి రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఎన్నికల అధికారి దేవినేని రత్నకుమార్ ప్రకటించారు. అధ్యక్షుని పదవీకాలం సంవత్సరం పాటు ఉంటాదని తెలిపారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ గా ఎన్నికైన సాంబిరెడ్డి మాట్లాడుతూ తన పట్ల నమ్మకంతో తనకు చైర్మన్ పదవి కట్టబెట్టిన డైరెక్టర్ లందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చైర్మన్ ను డైరెక్టర్లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ అధ్యక్షులు దూడల సురేష్, డైరెక్టర్లు జల్లి నరసింహులు, బలరాం, గాండ్ల రమేష్, చంద్రయ్య, ఎలుగల శివుడు, అల్లం లక్ష్మణ్, జూకంటి శంకర్, పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు....



## మంత్రి, ప్రభుత్వ విప్ కు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు



**రాజాపేట జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట నుండి నిజామాబాద్ వరకు వెళ్లే బస్సు రాజపేట మండలంలోని రఘునాధపురం గ్రామం మీదుగా వెళ్లేందుకు అనుమతి ఇచ్చిన రమణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కృషి చేసిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ లకు ఆదివారం నాడు బస్సు గ్రామానికి వచ్చిన సందర్భంగా స్వాగతం పలికిన అనంతరం పలువురు మాట్లాడుతూ తమ గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించేందుకు కృషి చేసిన వారికి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు చెప్పారు. భవిష్యత్తులో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కోరారు....

## చిన్నారిని ఆశీర్వదించిన కల్లూరి



**యాదగిరిగుట్ట జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాలులో మండలంలోని సైదుపురం గ్రామానికి చెందిన గంధ మల్ల బాల మల్లేష్ కుమార్తె నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, చిన్నారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన సంజీవరెడ్డి



**మోటకొండూర్ జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని విడిపోయిన గూడెం గ్రామానికి చెందిన గిరిబోయిన సత్తయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎల్లంల సంజీవరెడ్డి ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మనో ధైర్యం కల్పించిన అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గిరిబోయిన నరసింహ, నాయకులు సత్తయ్య, మాల్కయ్య, బోల్ల మహేందర్, మల్లయ్య, ఇట్టబోయిన చెన్నాలు, గిరిబొయిన శ్రీరాములు, సుదర్శన్, పెద్దలు, మచ్చ, లింగాల నవీన్, గిరిపోయిన సాయి, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## పలు కార్యక్రమాలలో పాల్గొని చిన్నారులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే సునీత






**(ఆలేరు జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన గ్యాదపాక నాగరాజు సోదరుడు గ్యాదపాక సునీల్ కుమార్తెల నూతన వస్త్రాలంకరణ వేడుకలు ఆదివారం రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని చిన్నారులను అభినందించారు. అనంతరం ఆలేరు మున్సిపాలిటీ 5వ వార్డ్ కాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సంఘ భూపతి కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకలలో పాల్గొనిచిన్నారి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్ గౌడ్. పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్. తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బేతి రాములు జిల్లా గ్రంధాలయ మాజి డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, పట్టణ ఉపాధ్యక్షులు బింగి రవి, నాయకుడు మోర్తాల రమణారెడ్డి, 5వ వార్డు అధ్యక్షుడు మెరుగు కృష్ణమూర్తి, వార్డు మహిళా అధ్యక్షురాలు ఆలేటి అరుణ, చింతకింద రవి. సతీష్ , జమాల్, సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజ్, చిన్నారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు , తదితరులు తదితరులు పాల్గొన్నారు....

## మన్ కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న అచ్చయ్య



**ఆలేరు జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహిస్తున్న మన్ కీ బాత్ కార్యక్రమం ప్రజలందరికీ అర్థమయ్యే విధంగా వివరించాలని బిజెపి జిల్లా నాయకులు కదూరి అచ్చయ్య పంపించారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం లోని సాయి గూడెం గ్రామంలో ఆయన మన్ కీ బాత్ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ తో కలిసి పాల్గొని మాట్లాడుతూ యావత్ భారతదేశాన్ని అభివృద్ధి వైపు నడిపించడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బైరి మహేందర్, కట్ట అరవింద్ రెడ్డి మాజీ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు బైరి నరసయ్య గౌడ్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు. ...

# ఇదో బాహుబలి బిల్డింగ్..! ఒకే భవనంలో 20 వేల మంది నివాసం

అపార్ట్‌మెంట్ కాదది నగరమే..!...

ఇంకెన్ని అద్భుతాలో...



**రంగారెడ్డి జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచంలో ఒక ఎత్తైన భవనం ఉంది. అక్కడ ఒకే పైకప్పు కింద ఏకంగా ఒక నగరమే నిర్మించబడింది. ఒకే భవనంలో 20 వేల మంది నివసించడం అనేది ఒక అద్భుతం. ఇది కథ కాదు, ఇది నిజం. చైనాలో ఒక చిన్న నగరంలోని మొత్తం జనాభా నివసించే భవనం ఉంది. ఈ భవనం చైనాలోని హాంగ్‌జౌ నగరంలో ఉంది. చైనాలోని రీజెంట్ ఇంటర్నేషనల్ అపార్ట్‌మెంట్ ప్రపంచంలోని అతిపెద్ద నివాస భవనాల్లో ఒకటి. ఇది పట్టణ జీవితం, నిర్వచనాన్ని పూర్తిగా మారుస్తుంది. ఈ 39 అంతస్తుల భారీ భవనంలో 20,000 కంటే ఎక్కువ మంది నివసిస్తున్నారు. అంటే, ఇది ఒక నిలువెత్తు నగరం అని చెప్పాలి. ఈ భవనం ఎత్తు 206 మీటర్లు. అయితే ఇందులో నివసించేవారికి కావాల్సిన అన్ని సౌకర్యాలు అదే భవనంలో అందుబాటులో ఉంటాయి. ఈ భవనంలో ఒక పాఠశాల, స్విమ్మింగ్ పూల్, సూపర్ మార్కెట్లు, ఫుడ్ కోర్ట్, బార్బర్ షాప్, నెయిల్ సెలూన్, ఇంటర్నెట్ కేఫ్ అన్నీ ఉన్నాయి. ఈ భవనంలో నివసించే ప్రజలకు, బయటకు వెళ్లడం అనేది ఒక ఎంపిక, అవసరం కాదు. అందుకే దీనిని స్థిరమైన పట్టణ జీవనానికి ఒక నమూనాగా చూస్తున్నారు. చాలా మంది నెలల తరబడి బయటకు అడుగు పెట్టరు.ప్రఖ్యాత సింగపూర్ శాండ్స్ హోటల్ డిజైనర్ అలీసియా లూ ఈ భవనాన్ని డిజైన్ చేశారు. 2013 లో ది?? రీజెంట్ ఇంటర్నేషనల్ భవనం ప్రారంభం అయింది. అయితే అప్పట్లో ఈ భవనం ఒక ప్రముఖ కట్టడంగా వార్తల్లో నిలిచింది. ఈ భవనంలోని ప్రతి అంతస్తులో వివిధ వృత్తులు, జీవనశైలికి చెందిన వ్యక్తులు నివసిస్తున్నారు. యువ నిపుణులు, చిన్న వ్యాపారవేత్తలు, సోషల్ మీడియా ప్రభావితం చేసేవారు, వృద్ధ జంటలు కూడా ఉన్నారు. ఒక నివేదిక ప్రకారం, ఇక్కడ ఒక చిన్న కిటికీలు లేని అపార్ట్‌మెంట్ అద్దె దాదాపు 1,500 ఆర్ ఎం బి (రూ. 17,000), బాల్కనీ, ఆర్ ఎం బి బహిరంగ స్థలం ఉన్న పెద్ద ఫ్లాట్ కోసం, ఒకరు 4,000 రూ. 45,000 కంటే ఎక్కువ) వరకు చెల్లించాలి. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే సామర్థ్యం: 260,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ భవనం ఆధునిక పరిమాణంలోనే కాకుండా సాంకేతికంగా కూడా అభివృద్ధి చెందింది. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునే విధంగా దీనిని రూపొందించారు. దీని %ూ%-ఆకారపు నిర్మాణం దీనికి ప్రత్యేక గుర్తింపును ఇస్తుంది. స్మార్ట్ డిజైన్, టెక్నాలజీ సహాయంతో నిలువుగా జీవించడం సాధ్యమే కాకుండా, సౌకర్యవంతంగా, స్వయం సమృద్ధిగా కూడా ఉండగలదని ఈ భవనం చూపిస్తుంది.

# జులై 7న అన్ని కేంద్రాలలో ఎమ్మార్పీఎస్ జండాలని ఎగరవేయాలి




**రాజపేట జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం అయిన జూన్ 7న అన్ని ప్రధాన కేంద్రాలలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నల్ల చంద్ర స్వామి మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ యం మండలంలోని సింగారం గ్రామంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ ను ఏర్పాటు చేసి 30 సంవత్సరాల పోరాటం విజయం సాధించిన సందర్భంగా జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా చేసుకుని పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ జండాలను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో సంబరాలు జరుపుకునే విధంగా కార్యాచరణ రూపొందించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆత్మగౌరవ పతాక మందకృష్ణ మాదిగ 30 ఏళ్లు అలుపు ఎరగని పోరాటంలో విజయం సాధించామని తెలిపారు. ధర్మం మాదిగల పక్షాన ఉన్నది కనుకనే ఎస్సీ వర్గీకరణ పోరాటం విజయవంతం అయ్యిందని అభివర్ణించారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగ సామాజిక వర్గానికి సంక్రమించిన తొమ్మిది శాతం రిజర్వేషన్లను మాదిగ సామాజిక వర్గం సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు చేరాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కొన్నిచోట్ల ఎస్సీ వర్గీకరణ ప్రకారం కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వకుండా మాదిగలను ఇబ్బందులకు వచ్చేస్తుందని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ చట్టం ప్రకారం కుల ధ్రువీకరణ పత్రాలు మాదిగ సామాజిక వర్గాలకు అందించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణను పత్తి శాఖ అమలు చేసేలా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించి ముందుకు సాగాలని కోరారు. జులై ఏడున 10 క్రమంలో దండోరా జెండాను ఆవిష్కరించి, మాదిగల బలాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, మండల సీనియర్ నాయకులు మందుల లింగ స్వామి మాదిగ, కందుల లింగస్వామి మాదిగ, నందుల విజయ్ మాదిగ, గట్టు రాములు మాదిగ, మందుల ఇసాక్ మాదిగ, మందుల కృష్ణ మాదిగ, ఉద్యోగుల సంఘం నాయకులు ఆడెపు బిక్షపతి మాదిగ, మహిపాల్ మాదిగ, కరుణాకర్ మాదిగ, లక్ష్మయ్య మాదిగ, దినేష్ మాదిగ, దుర్గాప్రసాద్ మాదిగ, వీరయ్య మాదిగ, తదితరులు పాల్గొన్నారు...

# నీటి శుద్ధి యంత్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల













**ఆత్మకూర్ ఎం జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ యం మండలంలోని కాల్వపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎల్లంల సంజీవరెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన నీటి శుద్ధి యంత్రాన్ని ఆదివారం నాడు ప్రభుత్వ, ఆలేరు బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి, గ్రామానికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలకగ, గ్రామంలోని గ్రామదేవతల ఆలయాలలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సంజీవరెడ్డిని అభినందించారు. సంజీవరెడ్డిని ఆదర్శంగా తీసుకొని మరింత మంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సారథి ఎవరు...?

పార్టీ అధిష్టానమే నిర్ణయమా...

నేడు షెడ్యూల్.. జూలై 1న ఫైనల్

అధ్యక్ష పీఠం కోసం ఆశావహుల క్యూ...

సుజనా, పార్థసారథి, మాధవ్ యత్నం..

రేసులో మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి...

పురందేశ్వరి కొనసాగింపుపైనా చర్చ.



**రంగారెడ్డి ప్రతినిధి జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** బీజేపీ రాష్ట్ర సారథి ఎవరు?. పార్టీ పగ్గాలు ఎవరికి దక్కుతాయి." ఇదీ.. రాష్ట్ర బీజేపీ నేతలు, కార్యకర్తల్లో గత కొన్ని రోజులుగా జరుగుతున్న చర్చ. ఎట్టకేలకు ఈ చర్చకు ముగింపు పలుకుతూ అధ్యక్ష ఎన్నిక ప్రక్రియపై రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ శనివారం విజయవాడలో ప్రకటన చేశారు. ఆదివారం(29వ తేదీ) షెడ్యూల్ విడుదల చేస్తామని, 30న నామినేషన్లు స్వీకరించి అదే రోజు సాయంత్రానికి ఉపసంహరణ గడువు విధిస్తామని చెప్పారు. జూలై 1న రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుందన్నారు. అదే రోజు సా యంత్రం నూతన అధ్యక్షుడి పేరు వెల్లడిస్తామని చెప్పారు. అయితే, ఈ ఏడాది జనవరి ఆఖర్లో జరగాల్సిన బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ పార్లమెంటు సమావేశాలు, పహల్గాం ఉగ్రదాడి తదితర కారణాలతో వాయిదా పడింది. దేశవ్యాప్తంగా పది రాష్ట్రాల అధ్యక్షులతోపాటు జాతీయ అధ్యక్షుడిని కూడా తాజాగా ఎన్నుకోనున్నారు. 2023, జూలైలో రాష్ట్ర బీజేపీ సారథ్యం చేపట్టిన దగ్గుబాటి పురందేశ్వరిని కూడా మార్చబోతున్నట్లు పార్టీలో కొందరు చెబుతుండగా ఆమెను కొనసాగించే అవకాశం లేకపోలేదనే వారూ ఉన్నా రు.గత సెప్టెంబరు నుంచి నవంబరు వరకు పార్టీ సభ్యత్వం పూర్తి చేసి గ్రామ, వార్డు, మండల కమిటీలు పూర్తి చేశాక జిల్లాల అధ్యక్షుల నియామకం కూడా పూర్తి అయింది. మరో వైపు రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా కొత్త వ్యక్తిని జాతీయ నాయకత్వం నియమించడం దాదాపు ఖరారైనట్లు భావిస్తున్నారు. ఈ క్రమంలో సుమారు పది మంది వరకు ఆశావాహులు పార్టీ అధ్యక్షుడి పదవి కోసం పోటీ పడుతున్నారు. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థ సారథి, విశాఖకు చెందిన మాజీ ఎమ్మెల్సీ మాధవ్, అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్లు ప్రముఖంగా ప్రచారంలో ఉన్నాయి. ప్రస్తుత అధ్యక్షురాలి సామాజిక వర్గానికి చెందిన సుజనా చౌదరికి అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుందని, పార్టీకి నిధుల కొరత కూడా ఉండబోదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అయితే, బీసీ వర్గానికి అవకాశం ఇవ్వాలనే వాదనతో పార్థసారథి పేరు ప్రచారంలోకి వచ్చింది. తెలంగాణకు చెందిన ఒక రాజ్యసభ సభ్యుడు సారథి కోసం జాతీయ స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇక, రాయల సీమకు చెందిన బీసీ నాయకుడికి మంత్రి(సత్య కుమార్) పదవి, రెండు రాజ్యసభకు సీట్లు కూడా బీసీ(ఆర్. కృష్ణయ్య, పాకా సత్యనారాయణ)లకే ఇచ్చినందున మరో బీసీ నేతకే రాష్ట్ర అధ్యక్షుడి పదవి ఇస్తారా.? అనే చర్చ కూడా నడుస్తోంది. అదే ప్రామాణికతను పాటిస్తే ఉత్తరాంధ్ర నుంచి పీవీఎన్ మాధవ్ లాంటి వారిని పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉందని సీనియర్ నాయకులు భావిస్తున్నారు. ఇప్పటికే పార్టీ ముఖ్యులతో చర్చించి అభిప్రాయాలు తీసుకున్న రాష్ట్ర పార్టీ సహ ఇన్‌చార్జి శివప్రకాశ్‌కు కొందరు ఆశావాహులు తమకు అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిసింది. అయితే, బీజేపీ జాతీయ నాయకులు మాత్రం ఎవరికీ ఎలాంటి హామీ ఇవ్వడం లేదు. మరోవైపు రాష్ట్ర మంత్రి సత్య కుమార్ మూడు రోజులుగా ఢిల్లీలోనే మకాం వేయడం గమనార్హం. ఇదిలావుంటే, సీమకు చెందిన మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి గత ఎన్నికల్లో రాజంపేట నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత ఆయనకు ఎలాంటి పదవీ దక్కలేదు. వైసీపీని కట్టడి చేసేందుకు, రెడ్డి సామాజిక వర్గాన్ని ఆకర్షించేందుకు కిరణ్‌కుమార్ వంటి వారికి అవకాశం ఇచ్చే చాన్స్ లేకపోలేదని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతుండడం గమనార్హం.

# ఉభయ కమ్యూనిస్టు పార్టీల విలీనాన్ని కాంక్షించిన సుగుణమ్మ







తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు..

**రంగారెడ్డి జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** ఉభయ కమ్యూనిస్టు పార్టీల విలీనాన్ని కాంక్షించిన సుగుణమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు శాకమూరి సుగుణమ్మ'సంస్మరణ సభ ప్రజా ఉద్యమాలను బలోపేతం చేసేందుకు,.అణగారిన వర్గాలకు ప్రాణం పోసేందుకు ఉభయ కమ్యూనిస్టు పార్టీల విలీనాన్ని కాంక్షించిన సుగుణమ్మ ఆశయాలను ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఆసన్నమైందని పలువురు వక్తలు అన్నారు. హైదరాబాద్, కొండాపూర్, సిఆర్ ఫౌండేషన్, ఇంద్రజిత్ గుప్తా హాల్ లో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ప్రముఖ కమ్యూనిస్టు నేత శాకమూరి సుగుణమ్మ సంస్మరణ సభ ఆదివారం జరిగింది. ఈ సభకు సీఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు, సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ హాజరై మాట్లాడుతూ సుగుణమ్మ ఆమె మరణం మహిళా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. సుగుణమ్మ తన చివరి ఊపిరి ఉన్నంత వరకు కూడా ఉద్యమాల కోసం పని చేశారని గుర్తు చేశారు. సమాజం మనకు ఏం ఇచ్చిందనే భావనతో కాకుండా, మనం సమాజానికి ఏం చేశామనే ఆలోచనతోనే ఆమె ఉద్యమంలో పాల్గొన్నారని నారాయణ అన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు కందిమళ్ల ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఆదర్శవంతమైన జీవితం గడిపిన సుగుణమ్మ పోరాట యోదురాలని కొనియాడారు. ఉద్యమాలను ఎలా చేయాలో రాబోయే తరాలకు సుగుణమ్మ బాట వేశారన్నారు. ఆమె జీవితం మొత్తం కమ్యూనిస్టు ఉద్యమాలతోనే ముడిపడిందన్నారు. భూస్వామ్య కుటుంబం నుంచి వచ్చిన సుగుణమ్మ ఉద్యమ కాలంలో ఎన్నో కష్టాలను అనుభవించారని, ఆమె భర్త ఎస్.వి.కె. ప్రసాద్ తోడుగా ఉద్యమంలో పాల్గొన్నారని, కమ్యూనిస్టులు ఏకం కావాలన్నదే ఆమె చివరి కోరిక అని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉభయ కమ్యూనిస్టు పార్టీలు కలవాలని ప్రజలు బలంగా కోరుతున్నారని, సుగుణమ్మ కోరిక కూడా అదేనని అన్నారు. కర్రగుట్ట, ఛత్తీస్ ఘడ్ మావోయిస్టులను కేంద్ర ప్రభుత్వం ఊచకోత కోస్తుంటే ఎందుకు ఆత్మవిమర్శ చేసుకోవడం లేదని, తుపాకీతో కేంద్రాన్ని పడగొట్టే సత్తా ఉందా? అని ఆయన ప్రశ్నించారు. ఈ అంశంపై చర్చించాలని, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఐక్యత దిశగా చర్చలు కొనసాగాలని శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. సిపిఐ, సిపిఐ (ఎం) చీలిపోవడం ఒక చీకటి రోజుగా అభివర్ణించారు. సిపిఐ,సిపిఐ(ఎం) ఎందుకు చీలిపోయామో ఎవరికీ తెలియదని, ఈ రెండు పార్టీలు కలవాలని తీర్మానం చేసుకున్న తర్వాత కూడా ఇంత వరకు కలవలేదన్నారు. పార్టీల కంటే ముందుగా ప్రజాసంఘాలను కలిపేందుకు సర్క్యులర్ జారీ చేసినప్పటికీ ఫలితం లేకుండాపో యిందన్నారు. సిఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ చిన్నతనం నుంచే సుగుణమ్మ ఉద్యమ బాట పట్టారని, ఆమె త్యాగాలు తమకు స్ఫూర్తిధాయకమన్నారు. కమ్యూనిస్టులు లేని సమాజం చూడలేమని సుగుణమ్మ అనేకసార్లు అనేవారని గుర్తు చేశారు. డిసెంబర్ 26న ఖమ్మం జిల్లాలో జరిగే సిపిఐ శత వార్షికోత్సవాల ముగింపు సభ జరిగే వరకు సుగుణమ్మ బతికిఉండే బాగుండేదని అన్నారు. భవిష్యత్తులో శక్తివంతమైన ఉద్యమం రావాలంటే సుగుణమ్మ స్ఫూర్తితో వామపక్ష పార్టీల ఐఖ్యతను తీసుకురావడానికి ఆచరణలోకి తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. సిఆర్ ఫౌండేషన్ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పది మందిలో చైతన్యం తీసుకొస్తూ సుగుణమ్మ ఉద్యమాలను నడిపించారని గుర్తు చేశారు. సుగుణమ్మను 15 రోజుల క్రితం సిపిఐ నాయకులు రత్నాకర్ కలిసి తాను పరామర్శించానని, ఆ రోజు ఆమెతో మాట్లాడిన చివరి మాటలను పల్లా వెంకట్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఏ ఆశయంతో భూస్వామ్య కుటుంబం నుంచి సుగుణమ్మ వచ్చిందో,ఆ ఆశయ సాధన దిశగా మునుముందు పనిచేస్తామన్నారు. మహిళా ఉద్యమాలు తగ్గుతున్నాయని, కొత్తగా యువత ముందుకు రావడం లేదని, ఉద్యమాలను ముందుకు తీసుకుపోయేందుకు కార్యచరణ చేపట్టాలని సుగుణమ్మ తన చివరి క్షణం వరకు ఎంతో తపన పడ్డారని పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. సి.ఆర్ ఫౌండేషన్ కోశాధికారి వి.చెన్నకేశవరావు అధ్యక్షత వహించిన సమావేశంలో, సిపిఐ సీనియర్ నాయకురాలు ప్రేమ్ సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.జ్యోతి, సి.ఆర్ ఫౌండేషన్ పాలిక్లినిక్ డైరక్టర్ డాక్టర్ కె.రజని, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి నేదునూరి జ్యోతి, సుగుణమ్మ కూతురు డాక్టర్ శాకమూరి శోభ, కుమారులు డాక్టర్ శాకమూరి రవి, శాకమూరి రమేష్, సుగుణమ్మ సంరక్షకులు జిలాని తదితరులు సుగుణమ్మ ఉద్యమ చరిత్రను గుర్తు చేశారు. ఆమె ఆశయాల సాధన కోసం మునుముందు ఉద్యమాలను బలోపేతం చేస్తామన్నారు. అంతకుముందు సుగుణమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నేతలు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ ఎమ్మెల్సీ పి.జె చంద్రశేఖర్ సిపిఐ సీనియర్ నాయకురాలు డాక్టర్.బి.వి.విజయలక్ష్మి, సి.ఆర్ ఫౌండేషన్ మహిళా సంక్షేమ కేంద్రం డైరక్టర్ జె.కల్పన, ఎన్ఆర్ఆర్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డా.టి. సురేష్, సభ్యులు కె. జ్యోస్నా ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్పలోని ఖాళీ స్థలాలను నిరుపేదలకు ఇవ్వాలి....

ఉన్నోళ్లకే ఇండ్లు... లేనోళ్లకు పూరి గుడిసెల...?

ప్రభుత్వ స్థలాలను ఓట్ల కోసం వాడుకున్న కార్పొరేటర్లు....














**రంగారెడ్డి జూన్ 29 అఖండ భూమి న్యూస్ ప్రతినిధి:** గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నిరుపేదల కోసం రాజీవ్ గృహకల్ప పేరిట ఇండ్లు నిర్మించి ఉన్నవారికి కేటాయించిందని సిపిఐ పార్టీ పాపి రెడ్డి కాలనీ కార్యదర్శి రాజు పేర్కొన్నారు, 2009లో ఇదే ఇండ్ల కోసం దరఖాస్తు పెట్టుకున్న వారు సకాలంలో రాకపోవడంతో అవే ఇండ్లలో కొంతమంది అక్రమించుకొని విక్రయించినట్లు సమాచారం అందిందని స్పష్టంగా చెప్పవచ్చన్నారు, ఇదే అదునుగా భావించిన తెరాస కార్పొరేటర్లు నాయకులు, నిరుపేదలు నివాసం ఉండే ఇండ్లను అక్రమంగా ఒక్కొక్కరు నాలుగు ఇండ్ల వరకు అక్రమించుకున్నట్లు తమ పార్టీ దృష్టికి వచ్చిందని రాజు తెలిపారు, ఒక్క దేశం కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని ఇతర దేశాల నుండి ఇక్కడే స్థిరంగా ఉండి ప్రభుత్వ ఇండ్లను కొనుగోలు చేసి అదనంగా కట్టడాలు కట్టడంతో వాహనాలకు పార్కింగ్ స్థలాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిసిందన్నారు, ఈ వ్యవహారాన్ని మొత్తం టిఆర్ఎస్ కార్పొరేటర్లు ఓట్ల కోసం ఉపయోగించిన వ్యవహారం అని స్పష్టంగా తెలిసిందన్నారు, గత కాంగ్రెస్ సీనియర్ పార్టీ నేతలు ఈ వ్యవహారం జరుగుతున్న చూసి చూడనట్లు ఊరుకున్నామని పిల్లికి బిచ్చంపేట నివాళులు కూడా అక్రమణాలకు దారితీసారన్నారు, గత 15 సంవత్సరాల పాటు ప్రభుత్వ ఇండ్లు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని అదనంగా నిర్మించిన ఇండ్లను నిరుపేదలకు ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు, అలాగే మొండి వైఖరి ప్రదర్శిస్తే హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్ని వివరాలు తెలిపి ప్రభుత్వ భూమిని కబ్జాక గురిచేసిన కార్పొరేటర్, వార్డు మెంబర్లు, చోటామోటా లీడర్లపై ఇక చర్య తీసుకోక తప్పదని భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం ఆగదని పాపి రెడ్డి కాలనీ కార్యదర్శి రాజు హెచ్చరించారు, ఎక్కడ చూసినా కబ్జాలు, నడిరోడ్లపై పార్కింగ్ స్థలాలు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసి నడవడానికి మార్గాలు లేకుండా చేసిన ఘనత కార్పోరేటర్కు దక్కిందని ఆయన దుయ్యబట్టారు, కార్పోరేటర్ తీరు మార్చుకొని అక్రమంగా నిర్మించిన ఇండ్లను నిరుపేద ప్రజలకు ఇవ్వాలని లేని పక్షంలో రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి ఎమ్మార్వో, జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందజేయడమే కాకుండా అధికారులను పిలిపించి ఈ వ్యవహారాన్ని కనులకు కట్టే విధంగా చూపిస్తామని అన్నారు, ప్రభుత్వ భూముల పైన కన్ను పడితే సిపిఐ పార్టీ ఊరుకోదని ఉద్యమాలతో సిద్ధమై ఢిల్లీ వరకు పోరాడే సత్తా ఒక కమ్యూనిస్టు పార్టీకి ఉందని ఆయన హెచ్చరించారు. నియోజకవర్గ కార్యదర్శి కే రామకృష్ణ ఆధ్వర్యంలో పేదల ఇండ్ల పైన ఉద్యమాలు, రిలే నిరాహార దీక్షలు చేస్తేనే అక్రమంగా నిర్మించుకున్న వారి డొంకంతా కదులుతుందన్నారు, ఎవరో కట్టుకోమని చెప్పినంత మాత్రాన తలకాయలు ఊపితే సరిపోదని ముందు జరిగే పరిణామాలకు ఎవరు బాధ్యులు తెలుసుకోవాల్సిన అవసరం ప్రజలకు చాలా ఉందన్నారు,

## 2000, 2001 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పరిదీ పేట్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల కు చెందిన 2000, 2001 సంవత్సరానికి చెందిన పదో తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. అప్పటి పూర్వ విద్యార్థులు జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకున్న జ్ఞాపకాలను అప్పటి తోటి విద్యార్థులతో గుర్తు చేసుకున్నారు. విద్యాభ్యాసం చేసే చిన్ననాటి జ్ఞాపకాలను వేసుకుంటూ ఒకరికొకరు పలకరించుకున్నారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుతం వారు చేస్తున్న పనులతో పాటు వారి కుటుంబాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొత్తానికి ఒకరికొకరు క్షేమాలను తెలుసుకొని విందుల్లో పాల్గొన్నారు. అనంతరం పూర్వ ఉపధ్యాయులు ను శాలువలతో, జ్ఞాపికలను అందించి ఘనంగా సత్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు టి గణేష్, ఐరన్ నర్సయ్య కొంగల వెంకటి సిహెచ్ రాములు టి రామిరెడ్డి అటెండర్ మల్లేశం పూర్వ విద్యార్థులు కోలా బాలా గౌడ్ పంపరి నాగరాజ్ సంటోల్ల రాజేష్ మిరుదొడ్డి సత్యం ఎస్.కె ఇమామ్ సిహెచ్ రమేష్ డి రాజనర్స్ ఎస్ కె నజీర్ ఎస్ కే షాదుల్ ఎన్ నరేష్ రెడ్డి సురేందర్ రెడ్డి రాజిరెడ్డి కే ఆంజనేయులు జి ఆంజనేయులు, శ్రీకాంత్ సంతోష్ రెడ్డి ఆర్ నర్సింలు బి మధు రజని అంజమ్మ మంజుల వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులకు ఆత్మీయ సమ్మేళనంతో అపూర్వ స్పందన...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల చెంది 1984, 85 సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ప్రస్తుత నిర్వహిస్తున్న విధులతోపాటు వారి కుటుంబాల ప్రస్తుత నిర్వహణ తదితరాంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని జ్ఞాపికలను అందజేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను వారిని సన్మానించి జ్ఞాపికలను అందించారు. అనంతరం సమావేశం ఏర్పాటు చేసుకొని తిరిగి పరిచయాలు చేసుకున్నారు. నాటి గురువులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం విందులో పాల్గొని సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో నాటి పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ హెచ్ ఓ కు స్వాగతం
# పలికిన సీనియర్ జర్నలిస్టులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** నూతనంగా కామారెడ్డి ఎస్ హెచ్ ఓ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎన్ నరహరి కి. కామారెడ్డి సీనియర్ జర్నలిస్టులు ఈ వెంకటేశ్వర్లు సిద్ధిరాములు రంగరాజు రాములు వెంకటరమణ రాజు తదితరులు సిఐని కలిసిన వారిలో ఉన్నారు ఈ సందర్భంగా సిఐ నరారికి పుష్పగుచ్చం అందజేసి స్వాగత శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ నరహరి మాట్లాడుతూ కామారెడ్డి పట్టణ ప్రజలకు 24/7 అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని ఆయన తెలిపారు కామారెడ్డి పట్టణ.ప్రజలు మరియు . ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు. కూడా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన గొంగిడి





**ఆలేరు జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామానికి చెందిన చెక్కిళ్ళ రమేష్ (డెకరేషన్) ఇటీవల తాటి చెట్టుపై నుండి జారి కింద పడడం వలన చేతికి తీవ్రగాయమైన విషయం తెలుసుకున్న మాజీ డిసిసిబి ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి శనివారం నాడు రమేష్ నివాసానికి వెళ్లి పరామర్శించారు, అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం గుండగూడెం మధిర గ్రామం అయిన శివ లాల్ తండాకు చెందిన కేతావత్ రాకేష్ నాయక్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆయన రాకేష్ నివాసం కి వెళ్లి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గుండ్లగూడెం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంపల విజయ్, కాజా మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి మహేందర్ రెడ్డి, పాల సంఘం ఛైర్మన్ పోరెడ్డి రంగయ్య, పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగం నేతలు, మాజీ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు....

## ఉన్న ప్లాట్లలోనే ఇండ్లు కట్టించండి ముఖ్యమంత్రి గారు

డబల్ బెడ్ రూముల పత్తలేదు... గుడిసెలను కూడా వేసుకొనివ్వరా..





**రంగారెడ్డి జూన్ 29 అఖండ భూమి న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామీణ పట్టణ స్థాయిలో అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు పెట్టుకోవాలని సూచించారు, గత్యంతరం లేక కొంతమంది నిరుపేద ప్రజలు బసవతారక నగర్లో పూరి గుడిసెలు వేసుకున్నారు, ఇది గమనించి నాకు కొంత మంది చోటామోటా నాయకులు, వారికి తోడుగా ఉండే పాలకులు వీళ్ళు వేసుకున్న గుడిసెలను చూసి ఓర్వలేక కూల్చివేశారని బాధితులు తెలిపారు, స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకొని అర్హులైన పేదలకు అదే ఇండ్ల స్థలాలలో నిర్మించడానికి అనుమతులు ఇవ్వాలని అదే భూమి పైన వారికి ఆధార్ కార్డు కూడా ఉన్నాయని చూపించారు

## నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న గొంగిడి



**ఆలేరు జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గుండ్లగూడెం గ్రామనికి చెందిన దేవి రెడ్డి వెంకట్ రెడ్డి కుమార్తె నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం ఆదివారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ డిసిసిబి ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంపల విజయ్, తాజా మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి సిరెడ్డి మహేందర్ రెడ్డి, పాల సంఘం ఛైర్మన్ పోరెడ్డి రంగయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, చిన్నారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు...

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఊట్కూరి



**ఆలేరుజూన్ 29 (అఖండ భూమి న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం నాడు బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని 98వ బూతు సభ్యులతో కలిసి వీక్షించారు. అనంతరం ఆయన ఆలేరు తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సంగు భూపతి కుమార్తె పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# రక్తదాన శిబిరం విజయవంతం

డాక్టర్ బాలు ను ప్రత్యేకంగా అభినందించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా...






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ 12 సంవత్సరాల వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఐవిఎఫ్ సికింద్రాబాద్ జోన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం విజయవంతం కావడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన బెలిదె రవికుమార్ మరియు సభ్యులందరినీ అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐవిఎఫ్ 12వ వార్షికోత్సవం సందర్భంగా విజయవంతంగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్న ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ బాలు ను అభినందించడం జరిగింది.మూడు వేల యూనిట్ల రక్తాన్ని తలసేమియా చిన్నారుల కోసం అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ రాష్ట్ర కమిటీ నాయకులు పబ్బ చంద్రశేఖర్,కటకం శ్రీనివాస్,డాక్టర్ నీల శ్రీధర్,ఐవిఎఫ్ సికింద్రాబాద్ జోన్ నాయకులు తిరువీధి ప్రభాకర్,నాగమల్ల సురేందర్ గుండా శ్రీనివాస్,కూనిశెట్టి వెంకటేశ్వరరావు,కొమ్మూరి భాస్కర్,బూశెట్టి శ్రీనివాస్,ఉప్పల వేణుగోపాల్,కోలా సురేష్,గంగాధర్ లు పాల్గొన్నారు.

## దోమకొండలో భూలక్ష్మి,
# మహాలక్ష్మి దేవి లకు బోనాల సమర్పణ...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో శ్రీ భూలక్ష్మి, మహాలక్ష్మి దేవి లకు ఆదివారం బోనాలు సమర్పించారు. మండల కేంద్రంలో ని సమాధి గడ్డ ప్రాంతంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో భూలక్ష్మి మహాలక్ష్మి దేవి లకు ప్రతి ఏటా మాదిరిగా ఈ సంవత్సరం బోనాలను సమర్పించారు. అమ్మవారికి అభిషేకాలు, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగాలు నిర్వహించారు. ఆలయం కు వచ్చిన భక్తులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సభ్యులు, దోమకొండ ప్రజలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మీద మెరుగు లోపట పురుగు ప్రభుత్వ హాస్టల్ ప్రస్థితి

వేల్పూర్: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికల కష్టాలు





**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** వేల్పూర్ మండలం పచ్చల నడుకుడా లో ఉన్న కస్తూర్భ గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినీలకు సరియైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.హాస్టల్ లో ఉన్న గదుల కిటికీ తలుపులకు అద్దాలు పగిలి ఉన్న మాసాలు గడిచిన వాటిని పట్టించుకొనే వారే లేరు.వర్షం పడినప్పుడు వర్షపు నీరు గదులలోకి వచ్చి, దుప్పట్లు,దుస్తులు, పెట్టెలు,సామాన్లు అన్ని తడిచి పోతున్నాయని, విద్యార్థులు బాధ పడుతున్నారు చలి కాలంలో చలి గాలులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బాలికలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామవాసులు పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు హాస్టల్ గదులను చూసి .ఇకనైనా అధికారులు స్పందించి కిటికీలకు అద్దాలు, పిల్లలకు సరియైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలాని వారు కోరుకుంటున్నారు. విద్యాశాఖ అధికారులు డి ఓ గారు ఎం ఈ ఓ హాస్టల్ గదిలని పరిశీలించి విద్యార్థులు పడుతున్న బాధ చూడలేకపోతున్నామని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## డిగ్రీ సీటు జూలై 1వ తేదీలోపు కన్ఫామ్ చేసుకోగలరు

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీటు పొందిన విద్యార్థులు గమనించగలరు

ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్




**బెల్లంపల్లి జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ%ఉ%పీజీ కళాశాలలో దోస్త్ అడ్మిషన్లలో భాగంగా మూడవ విడతలో సీట్లు పొందిన విద్యార్థులు జూలై 1వ తేదీలోగా కళాశాలలో ఒరిజినల్ టిసి సమర్పించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకొని సీటు కన్ఫామ్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్,దోస్త్ కోఆర్డినేటర్ మేడ తిరుపతి కోరారు.కళాశాలలో బిఏ,బీకాం టాక్సేషన్,బీకాం బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్,ఇన్సూరెన్స్,బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ ఫిజికల్ సైన్సెస్,బీఎస్సీ లైఫ్ సైన్సెస్ తదితర కోర్సులలో విద్యార్థులకు జూన్ 28న సీట్లు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.1వ తేదీ దాటితే డిగ్రీ సీటును కోల్పోవాల్సి వస్తుందని తెలిపారు.అందువల్ల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకు ఈ ఫోన్ నంబర్ 9959269975లో సంప్రదించగలరని సూచించారు...

## వసతులు కల్పించకుండానే.. ప్లాట్ల అమ్మకాలు..?



-రియల్ టర్ల మాయాజాలం

-బలవుతున్న అమాయక.. సామాన్య ప్రజలు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పెర్కిట్ శివారులో ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంచర్ చేసి సకల సౌకర్యాలు కల్పిస్తానని నమ్మించి మొత్తం ప్లాట్లను అమ్ముకున్నాడు. అనుమతి కోసం డి టి సి పి కి దరఖాస్తు చేశానని తప్పుడు సమాచారం ఇచ్చి ప్రజల నుంచి కోట్లలో డబ్బులు కూడగట్టుకున్నట్టు ప్రజలు చెప్పుకుంటున్నారు. గత నాలుగు సంవత్సరాల క్రితం వెంచర్ చేసి బాధితులకు ఇంత వరకు రిజిస్ట్రేషన్ కూడా చేసి ఇవ్వలేదని ప్లాట్ల బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే వెంచర్ యజమాని మరో రెండు చోట్ల వెంచర్లు చేసినట్లు సమాచారం. ఇలా రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లో అమాయక, సామాన్య ప్రజలు బలవుతున్నారు.

**ప్రభుత్వ నిబంధనలు..**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాలా పరిమిషన్ ఉండాలి. అంతేకాకుండా వెంచర్ ఏర్పాటు చేస్తే అందులో 10 శాతం భూమి మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి. విద్యుత్ సౌకర్యం, తాగునీటి వసతి, డ్రైనేజీ, అంతర్గత రోడ్లు, ఫుట్పాతులు ఏర్పాటు చేయాలి. ఇవేమీ లేకుండానే రియల్ ఎస్టేట్ వ్యాపారులు అమాయక ప్రజలను నమ్మించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలాంటి వెంచర్లపై సంబంధిత అధికారులు పట్టించుకుని ప్లాట్ల బాధితులు నష్టపోక ముందే అక్రమ వెంచర్లపై చర్యలు చేపట్టాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.

## భూలక్ష్మి, మహాలక్ష్మి దేవిల ఆలయాన్ని దర్శించుకున్న కామారెడ్డి ఎమ్మెల్యే...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని భూలక్ష్మి దేవి, మహాలక్ష్మి దేవిలా ఆలయాన్ని ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కామారెడ్డి ఎమ్మెల్యేకాటిపల్లి వెంకట రమణారెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. వేద బ్రాహ్మణుల మంత్రోత్సవాల మధ్య పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయన సొంత నిధులతో చేసిన పనులను ప్రారంభించారు. ఆలయాల అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ వారు ఘనంగా శాలువాలతో సత్కరించారు. తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని ఆయన కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామస్తులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## మోడీ క్యాంటిన్ ఆధ్వర్యంలో సేవలు





**బెల్లంపల్లి జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో జరుగుతున్నటువంటి టీ సీఏ క్రికెట్ సెలక్షన్ కి విచ్చేసినటువంటి క్రీడాకారులకు స్థానిక న్యాయవాది నల్లుల సంగీత మోడీ క్యాంటిన్ ఆధ్వర్యంలో ఆదివారం రాగి జావా అలాగే మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా న్యాయవాది నల్లుల సంగీత మాట్లాడుతూ...చుట్టుపక్కల మండలాలనుండి వస్తున్నా క్రిడా కారులు ఆటలో మంచిగా రాణించి కోచ్ లకు, ఇటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరుకున్నారు.అలాగే మునుముందు కూడా మోడీ క్యాంటిన్ ద్వారా సేవలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పేదవారికి న్యాయపరంగా కూడా ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానన్నారు...

## ఉద్యోగ విరమణ అభినందన సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**ఆలేరు జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** ప్రతి ఒక్కరూ ఉద్యోగ విరమణ చేయడం సహజం కానీ తాము చేసే ఉద్యోగ కాలంలో ప్రజల నుండి మన్ననలు పొందడం అరుదుగా జరుగుతుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం నాడు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని అవుషాపూర్ లో గల రాక్ ఎంక్లేవ్ లో బల్ల ఉపేందర్ రావు -పద్మ దంపతుల ఉద్యోగ విరమణ అభినందన కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందుతున్న బల్ల ఉపేందర్ రావు పద్మ దంపతులకుఆయన శాలువా కప్పి శుభ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు....

## భీంగల్ కు కోర్టు మంజూరు. చేసిన న్యాయవాదులు కు రాజకీయ నాయకులకు ధన్యవాదాలు తెలిపిన సర్వసమాజ్ కమిటీ





**జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** భీమ్గల్ ప్రజలు హర్షం వ్యక్తం చేసిన భీంగల్ ప్రాంత న్యాయవాదులు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన తొమ్మిది కోర్టుల లో భీంగల్ కూడా మంజూరు జాబితాలో ఉండడంతో భీంగల్ ప్రాంతవాసులు సంతోషం వ్యక్తపరుస్తున్నారు. రాష్ట్ర హైకోర్టు విజ్ఞప్తి మేరకు తెలంగాణ ప్రభుత్వం 27వ తేదీనాడు విడుదల చేసిన జీవో ఎమ్మెస్ నెం 43 ప్రకారం నిజామాబాద్, హనుమకొండ, హుజూర్ నగర్, సంగారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, సుల్తానాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలలో 9 కోర్టులకు మంజూరు చేసింది. భీంగల్ కు కోర్టు మంజూరు కావడం వల్ల భీంగల్ చుట్టూ ప్రక్కల మండలాలు సిరికొండ, వేల్పూర్, కమ్మర్పల్లి, మోర్తాడ్, ఎర్గట్ల ప్రాంత ప్రజలకు భీంగల్ కోర్టు సెంటర్ గా సౌకర్యంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. చాలా సంవత్సరాలుగా భీంగల్ లో కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తున్న న్యాయవాదుల, రాజకీయ నాయకుల ముఖ్యంగా ఎమ్మెల్సీగా ఉన్న మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు కృషి సాధ్యం అయిందని భీమ్గల్ సర్వ సమాజ్ అధ్యక్షుడు నీలం రవి ధన్యవాదాలు తెలిపారు భీమ్గల్ మాజీ ఎంపీపీ కన్నె సురేందర్ మాట్లాడుతూ భీమ్గల్ కి కోర్టు ప్రభుత్వం ఇక్కడ ఉన్న ప్రజలకు న్యాయం చేసిందని ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారికి ధన్యవాదాలు తెలిపారు రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు భీమ్గల్ మండల్ మార్కూలా ఉన్న గ్రామంలో పుట్టి రాష్ట్ర పిసిసి అధ్యక్షుడిగా ఉన్నారని ఆయన కృషి వలన భీంగల్ గ్రామానికి కోర్టు వచ్చిందని చెప్పారు భీంగల్ లో కోర్టు మంజూరు పట్ల భీంగల్ మండలానికి చెందిన న్యాయవాదులు గజ్జెల చైతన్య పల్లికొండ (ఆర్మూర్ బార్ అసోసియేషన్ ట్రెజరర్), సూర సురేష్ (భీంగల్), తెడ్డు నర్సయ్య (ముచ్కూర్), సుంకపాక ప్రకాష్ (దేవక్కపేట్), తుమ్మ సుఖేష్ (భీంగల్), (మొహమ్మద్ రెహమాన్ సిద్ధిహీ ) మల్లొల్ల భూమన్న (బడా భీంగల్)లు ప్రభుత్వానికి, హైకోర్టు (న్యాయ శాఖ)కు భీమ్గల్ మండల్ ప్రజల తరపున అభినందనలు తెలిపారు.

## జూలై 9 దేశవ్యాప్త సమ్మెకు జేఏసీ పిలుపు





**బెల్లంపల్లి జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా హెచ్ ఎం ఎస్ కార్యాలయంలో జులై 9నజరగబోయే సమ్మె సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ. జూలై 9వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెను విజయవంతం చేస్తూ సింగరేణి కార్మికులు అందరూ సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేటుకు అప్పజెప్పడమే ధ్యేయంగా బి.జె.పి.ప్రభుత్వం పనిచేస్తుందని కార్మిక హక్కులను కాలరాసి 40కోడ్ లను కుదించి 4కోడ్లగా మార్చి కార్మికరంగానికి ద్రోహంతలపగడుతున్న ఎన్డిఏ ప్రభుత్వ తీరును ఐక్యకార్మిక కూటమి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని జేఏసీ నాయకులు తెలిపారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తరువాత దాదాపు దశాబ్దకాలంగా సింగరేణి కుంటుపడిందని కార్మికులు 2013లో 78 వేలమంది కార్మికులుంటే 2025నాటికీ 39 వేలమందికి కుదింపబడిందన్నారు. గనులు సగానికి సగంమూతపడ్డాయి. సింగరేణి సంస్థ వందలకోట్లతో అన్వేషించిన మన గనులను సింగరేణి సంస్థకు అలాటుమెంటు చేయకుండా ఆక్షన్లో పాల్గొనాలని తద్వారా ప్రైవేటు సంస్థలకు దారాధత్తం చేయడానికి మన బొగ్గుబాయిలను 12 యేండ్లనుండి మనకు కాకుండా చేయడానికి వ్యతిరేకంగా ఉధ్యమించాలని సింగరేణి కార్మికులకు పిలుపునిస్తున్నమన్నారు. 12 యేండ్లనుండి సింగరేణికి ఒక్క బొగ్గుగనిని రాకుండా చేయడం సింగరేణిని చెరబట్టడం తెలంగాణకు ద్రోహం చేయడమేనని సింగరేణి ఐక్య కూటమి సంఘాలు నిర్ధారించాయి. ఇటువంటి కుట్రలు కుతంత్రాలకు, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జూలై 9న తలబెట్టిన దేశవ్యాప్త బొగ్గుగనుల సమ్మెను విజయవంతం చేయడానికి సింగరేణి కార్మికులందరూ ఏకతాటిపై నిలబడి సమ్మెను విజయవంతం చేయాలని ఉధ్యమ జేఏసీ యూనియన్లన్నీ కలిసి పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెచ్.ఎం.ఎస్ నాయకులు మందమర్రి వైస్ ప్రెసిడెంట్ జే.శ్రీనివాస్,ఎర్ర శ్రీనివాసరెడ్డి,సదానందం జెల్లిరాజేష్,ఐ.ఎఫ్.టి.యు.జిల్లా ప్రెసిడెంట్ టి.శ్రీనివాస్,ఎండి. జాఫర్, మేకలసురేందర్,మనోహర్ అలాగే టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు మనిరాంసింగ్,వాసాల సంపత్ తదితరులు పాల్గొన్నారు...

## తెలంగాణలో ఉన్నదంతా నాకిండ్రు...

నిజం చెప్తే మహా న్యూస్ కార్యాలయంపై దాడి చేయిస్తావా...!

ఇప్పటినుండి వాస్తవాలను బట్టబయలు చేసే జర్నలిస్టుల మేమే..






**రంగారెడ్డి జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణలో టిఆర్ఎస్ పాలనలో 33 జిల్లాలలో స్థలాలను కబ్జాలకు గురిచేసి ఫామ్ హౌస్ లు నిర్మించుకొని అక్రమించుకున్న వాస్తవాలను మహా న్యూస్ ఛానల్ బట్టబయలు చేస్తే మా ఇజ్జత్ పోయిందని మాజీ మంత్రి కేటీఆర్ మహా న్యూస్ కార్యాలయం పై దాడి చేయడమే కాకుండా వాళ్ల వాహనాలను ధ్వంసం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్న తలెత్తింది, జర్నలిస్టులకు రక్షణ లేని ప్రభుత్వాలు రాజ్యమేలుతుంటే అవినీతిని ఎలా బయటపెట్టాలని జర్నలిస్టులు తమలో తాము ప్రశ్నించుకుంటున్నారు, ఇంత జరిగిన ఇప్పటివరకు ఊరుకున్నాము కానీ ఇప్పటినుండి ప్రతి ఒక్కటి విడవకుండా మీ వాస్తవాలను బట్టబయలు చేసి కేసులు నమోదు చేయిస్తామని జర్నలిస్టులు హెచ్చరిస్తున్నారు, కెసిఆర్ కుటుంబం ఇలాంటి పనులు చేయించడంలో ఆరితేరిపోయారని ప్రజలు ఆరోపిస్తున్నట్లు సమాచారం, సమాజంలో ఇలాంటి రాజకీయ నాయకులు ఎప్పుడూ కనబడలేదని, గత 75 సంవత్సరాలు ఉమ్మడి రాష్ట్రాలను పాలించిన సమయంలో కూడా ఇలాంటి దాడులు జరగలేదని యావత్ తెలంగాణ ప్రజలకు తెలిసిపోయిందని, జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, కేటీఆర్ ను జర్నలిస్టులు ఎలా దెబ్బ తీస్తారో ఈ ఎన్నికల్లోనే జరుగుతుందని స్పష్టం చేస్తున్నారు, మండల నియోజకవర్గ జిల్లా స్థాయిలో పనిచేసే విలేకరులను తిట్టినా బూతు మాటలు మాట్లాడిన కొట్టడానికి వచ్చిన ఐదేళ్ల జైలు శిక్ష 50వేల జరిమానా కోర్టులో అప్పటికే తీర్పు ఇచ్చింది తెలియదా కేటీఆర్ కు ఆంబోతు లాగా టీవీ ఛానల్ లపై దూసుకు రావడం సిగ్గుచేటుగా ఉందని ప్రజలు వాపోతున్నారు, ఇలాంటి పనులు ఏ పార్టీ చేసినా ప్రజలు చేసిన ఊరుకునే ప్రసక్తి లేదని తిన్నది కక్కే వరకు వాస్తవాలు రూపకంగా బట్టబయలు చేస్తామని జర్నలిస్టులు భావిస్తున్నట్లు సమాచారం. మహా న్యూస్ ఛానల్ కు నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్య తీసుకొని కేటీఆర్ పై కేసులు నమోదు చేసి జర్నలిస్టులకు న్యాయం చేయాలని 33 జిల్లాల జర్నలిస్టులో కోరుతున్నారు.

## భూస్వామ్య వ్యతిరేక, ప్రజా ఉద్యమాలలో పాండరీ పాత్రను మరువలేము







ప్రజా పోరాటాల ద్వారానే అమరవీరులకు అందించే నిజమైన నివాళులు....

**యాదగిరిగుట్ట జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో పాండరీ చేసిన పోరాటాలు నిరంతరం ప్రజల హృదయాలలో సజీవంగా ఉన్నాయని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బేజాడి కుమార్ లు అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన సిపిఐ ఎంఎల్ సీనియర్ నాయకులు కర్రె పాండరీ సంతాప సభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ 1978 నుండి సుమారు 40 సంవత్సరాలుగా దున్నేవానికి భూమి అనే రణ నినాదాన్ని భుజాన వేసుకుని వీరోచితంగా పోరాడిన పాండరీ భూస్వామ్య వ్యతిరేక పోరులో క్రియాశీలక పాత్ర పోషించిన ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయిన ఆయన ఎంచుకున్న ప్రజా విముక్తి మార్గం, దోపిడి రహిత సమాజ నిర్మాణం కోసం, నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష సాధనకు దీర్ఘకాలికంగా ప్రజాయుద్ధ పందా ఉన్నత ఆశయం ఎప్పటికీ సజీవంగానే ఉంటుందని నమ్మిన ఆయన ప్రజల కోసం జరిగిన అనేక పోరాటాలలో ముందు వరసలో ఉండి, ప్రజలను చైతన్యవంతం చేస్తూ, ప్రజా ఉద్యమాలను ఉగ్రూతలుగించారని గుర్తు చేశారు. ప్రజల హృదయాలలో పాండరీ నిత్యం కొలువై ఉంటారని చెప్పారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజల సమస్యలను, దేశ అభివృద్ధిని మరచి, పిడికెడు మంది గా ఉన్న బడా కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను కొల్లగొట్టుకుపోవడానికి గేట్లు ఎత్తివేసి దేశానికి, ప్రజలకు తీవ్ర ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. ఉగ్రవాదులతో, పాకిస్తాన్తో చర్చలు జరుపుతాం తప్ప మావోయిస్టులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని చెబుతున్నా మోడీ సర్కార్ కోట్లాది రూపాయల విలువైన అటవీ సహజ సంపదను అంబానీ, ఆదానిలకు దోచిపెట్టడానికి కృషి చేస్తున్నారని ఆరోపించారు. స్వదేశీ నినాదంతో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం విదేశీ విధానాన్ని అమలు చేస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా ప్రైవేటుపరం చేస్తూ, శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను భర్తీ చేస్తూ, కార్మిక, ఉద్యోగ హక్కులను కాల రాస్తున్నారని విమర్శించారు. కార్మిక వ్యతిరేక నాగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రధానమైన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి సకాలంలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను, బ్యాంకు రుణాలను అందివ్వడంలో విఫలం అయ్యాయని ఆరోపించారు. ప్రస్తుత వర్షాకాల సీజన్ ముందు మురిపించి నేటి వరకు చినుకు పడడంతో రైతులు ఎత్తిన పత్తి మొక్కలు నిట్ట నిలువునా మాడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి విత్తనాలకు వేల రూపాయలు ఖర్చు చేసి రైతులు లబోదిబోమంటున్నారని అన్నారు. మాడిపోయిన మొక్కల నష్టపరిహాన్ని ప్రభుత్వమే రైతాంగానికి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి న్యూ డెమోక్రసీ గ్రామ శాఖ కార్యదర్శి మోటే అంజయ్య అధ్యక్షత వహించగా పాండరీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లపు అడువయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు బర్మ బాబు, తమ్మడి అంజయ్య, చీరబోయిన కొమురయ్య, ఆర్ ఉదయ్, కొంగర సాయిరాం, ఎలగందుల సిద్ధులు, వంగాల మధుసూదన్ రెడ్డి, గడ్డం యాదగిరి, కల్లెం బాల నరసయ్య, సుంచు రాములు, సత్తయ్య, సాయిలు, నారాయణ, శ్రీను, పాండరీ జీవిత సహచరి లక్ష్మి, కుమారులు జహంగీర్, మధు, కుమార్తెలు, తదితరులు పాల్గొన్నారు....

# అమ్మ బైలెల్లి నాదో తల్లి.. బయలేల్లినాదో...

సందడిగా గోల్కొండ బోనాల జాతర...

సాంప్రదాయ పద్ధతిలో గోల్కొండ బోనాలు..

మనసు పులకరింపజేసి... తనువు తన్మయత్వంలోకి వెళ్లే మొక్కుబడులు...





**హైదరాబాద్ జూన్ 29 అఖండ భూమి న్యూస్ ప్రతినిధి :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఆషాఢ బోనాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. గోల్కొండ బోనాల జాతర ఘనంగా జరుగుతోంది. చారిత్రక గోల్కొండ కోటలో తెల్లవారుజాము నుంచే భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు, దీంతో ఆ పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. జగదాంబికా అమ్మకు రెండో పూజ నేపథ్యంలో గోల్కొండ కోటలో భక్తుల రద్దీ పెరిగింది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు గోల్కొండకు చేరుకుని అమ్మవారికి సమర్పించడానికి బోనాలు సిద్ధం చేస్తున్నారు. ప్రతి గురు, ఆదివారాల్లో భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు దేవాలయ చూర్మన్ చంటిబాబు స్పష్టం చేశారు. ఈ నెల 26వ తేదీన గోల్కొండ శ్రీజగదాంబ అమ్మవారికి మొదటి బంగారు బోనం సమర్పించడంతో ప్రారంభమైన ఉత్సవాలు జులై 24న ముగుస్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆలయాల్లోని గ్రామ దేవతలు, అమ్మవార్లకు బోనం సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. డప్పు వాయిద్యాలు, గజ్జెల సవ్వళ్లు, పోతురాజులు, శివసత్తుల విన్యాసాలు, భక్తుల పూనకాలు, పోర్లు దండాలతో రాష్ట్రం సందడిగా మారింది. తెలంగాణలో బోనాలు వెయ్యేళ్ల కిందటి నుంచి కొనసాగుతున్నాయని చరిత్రకారులు చెబుతున్నారు. కాకతీయ రాజుల కాలంలో ప్రతాప రుద్రుడు గోల్కొండ జగదాంబిక ఆలయంలో బోనాల సమయంలో పూజలు చేశారని ప్రతీతి. 600 ఏళ్ల కిందట శ్రీకృష్ణదేవరాయలు ఏడుకోళ్ల నవదత్తి ఆలయాన్ని నిర్మించి బోనాలు సమర్పించారని చరిత్రకారులు చెబుతున్నారు. అలాగే 1676లో సర్వాయి పాపన్న కరీంనగర్‌లో ఎల్లమ్మ గుడిని కట్టించి బోనాలు సమర్పించారని నానడి. కులీకుతుబ్‌షా, బాదుషా, తానీషా పాలనలోనూ గోల్కొండ, హైదరాబాద్ ప్రాంతాల్లో బోనాలు వైభవంగా జరిగేవి.

# ప్రధానోపాధ్యాయురాలు దోండి శ్యామల సేవలు మర్చిపోలేనివి




-విద్యార్థులను తీర్చిదిద్దడంలో శ్యామల ఘనపాటి

-క్రమశిక్షణకు మారుపేరు శ్యామల

-జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఉపాధ్యాయ వృత్తిలో వచ్చినప్పటినుండి నిక్కచ్చిగా వ్యవహరించి ఎందరో విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దారని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ మండపంలో ఆదివారం మంథి ని జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దోండి శ్యామల పదవీ విరమణ సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో శ్యామల సుదీర్ఘకాలం పనిచేసి పదవి విరమణ పొందుతున్నారన్నారు. ఉపాధ్యాయులతో కఠినంగా వ్యవహరించి విద్యార్థులకు చదువు చెప్పించే వారన్నారు. ఇలాంటి ప్రధానోపాధ్యాయురాలు ఉండడం మనందరికీ గర్వకారణం అన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరని, పదవి విరమణ తర్వాత సామాజిక సేవలో భాగస్వామ్యం కావాలన్నారు. మంథీని పాఠశాలలో విధులు నిర్వహిస్తూ అందరి భాగస్వామ్యంతో మంచి పేరు సంపాదించారన్నారు, ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులతో పాటు భర్త, కుటుంబ సభ్యులు, బంధువులు, ఉపాధ్యాయుల సహకారంతో నిక్కచ్చిగా వ్యవహరించి పనిచేశానన్నారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం క్షత్రియ సమాజ్ అధ్యక్షులు రెడ్డి ప్రకాష్ ఆధ్వర్యంలో శ్యామలకు పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. మండల స్థాయి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, స్నేహితుడు, బంధువులు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సమాజ్ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి ఖాందేశ్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు పడాల్ గణేష్, పండిత్ ప్రేమ్, పిఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, పరీక్షల విభాగం చైర్మన్ సీతయ్య, సంయుక్త కార్యదర్శి బదాం రాజేందర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు చక్రధర్ స్వామి, మాజీ కౌన్సిలర్ సంగీత ఖాందేశ్, మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పి ఆర్ టి యు నాయకులు, విద్యార్థులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భారీ టిప్పర్ల నుండి జారిపడ్డ బండరాయి భయంగుప్పిట్లోకత్తిపూడి,రౌతులపూడి ప్రయాణికులు

ఆదమరిస్తే ప్రాణాలు గాలిలోకే...

లారీల వెనుక ప్రయాణం దినదిన గండంమే..





**శంఖవరం, జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** పల్లెలకు ప్రకృతి అంటే ఒక వర ప్రసాదం అందులోనూ రౌతులపూడి, శంఖవరం మండలాలలో ప్రకృతి కి చాలా ప్రత్యేకలు ఉన్నాయి చుట్టూ కొండలు, కొండలు నడుమన జాలువారే సెలయేర్లు దానికితోడు ఎటుచూసినా పచ్చని శోభతో మనస్సులను హత్తుకునే విధంగా పలకరిస్తూ ఉండే ప్రకృతి.... అలాంటి ప్రకృతే కన్నీరు పెట్టుకునే విధంగా ఉంది నేటి పరిస్థితి.. కొందరు ఆ ప్రకృతి లో లభించే మట్టి, బండ రాళ్ళు లను ధనార్జనే ధ్యేయంగా దోచుకుపోతున్నారు. అనుమతులు ఉన్నాయి అనే నెపంతో అక్రమార్కులు మరింత చెల్లరేగిపోయి రహదారి పై నిత్యం వందలాది టిప్పర్లులతో పరిమితి ని మించి మట్టి ని , రాళ్ళులను తరలించికిపోతున్నారు. ఇది ఒక్క ఎత్తు అయితే ఆ తరిలించే వాహనాలకు ప్రత్యేక మార్గం ఏర్పాటు చేసుకోకుండా నిత్యం ఉద్యోగ రీత్యా, రైతులు పల్లె లలో పండించే పంటలను పట్టణాలకు తరిలించే మార్గాలు, ఆసుపత్రిలకు వెళ్లే మార్గాలలోనే ఇవి కూడా తిరగడంతో ప్రజలు తమ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఒక ప్రక్క రాష్ట్ర ప్రభుత్వం పిల్లలు చదువు నిమిత్తం బేటి బచావో బేటి పడావో అనే నినాదంతో బడి బాట పట్టాలి అని ఎన్నో అవకాశాలు కల్పిస్తున్న ఈ మార్గంలో పిల్లలను బడికి పంపాలన్న తల్లిదండ్రులు నిత్యం భయంతో గడుపుతున్నారు బడి సమయంలో కూడా వీటి కి సమయ అనుకూలం లేకుండా పోయింది. ఇదే నెలలోనే శంఖవరంలో ఒక్క లారీ టైర్ విరిగి కిలో మీటరు మేర పరుగులు తీసింది ఇది ఎక్కడో కాదండీ నిత్యం పిల్లలు బడి బాట పెట్టే బడికి సమీపంలోనే జరిగింది ఆసమయంలో ఎవరు లేక పోయారు కాబట్టి ప్రమాదం తప్పింది.ఇలా చెప్పుకుపోతూ ఉంటే ఒకటి కాదు రెండు అనేక ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి. నేడు కొత్తగా శాంతి ఆశ్రమం జంక్షన్ సమీపంలో లారీ నుండి పెద్ద బండ రాయి జారీ రోడ్డు మీద పడింది వెనుక ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ద్వి చక్ర వాహన దారులు ఎవరైనా ఉంటే పరిస్థితి ఏమిటో గమనించాలి. ఈ విషయాలు పై పలుమార్లు పలు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు అధికారులకు తమ నివేదికలను అందించినప్పటికీ వారికి నీమ్మకు నీరెత్తినట్లు కూడా లేదు. పోయేది ప్రజలే కదా అనే రీతిలో ఉంది వ్యవహారా శైలి దీనిపై ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని ప్రజలకు మేలు చేకూర్చాలని, ఇబ్బందులు లేకుండా వారికి ప్రత్యేక మార్గం ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వన్డే సి.ఎం లా ఒక గంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పితాని భాస్కరరావు పదోన్నతి,గంటలో పదవీవిరమణ,మాజీ ఎమ్మెల్యే మల్లాడి జిమ్మిక్కులా?






**యానం జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** యానం ప్రజాపనుల శాఖ కార్యాలయంలో అసలేం జరుగుతోంది?ప్రజాపనుల శాఖ కార్యాలయంలో జూనియర్/అసిస్టెంట్ ఇంజనీర్లుగా సుమారు 34 సంవత్సరాలుగా బదిలీలు లేకుండా సంవత్సరాల తరబడి యానంలోనే ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడానికి కారణాలేమిటి,, మాజీఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు చెప్పు చేతల్లో రాజకీయ మరియు ప్రభుత్వ అధికారులా? ప్రజాపనుల శాఖ కార్యాలయంలో పనిచేసే ఇంజనీర్లు కోట్లు సంపాదించడానికే మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు కాళ్ళదగ్గర పనిచేస్తున్నారా?..ప్రజాపనుల శాఖ కార్యాలయం ద్వారా ప్రజలకు రోడ్లు, కాలువలు,మరియు ఇతరపనులకి నాణ్యత లేకపోయినా అధికారులు సంతకాలు పెట్టి,కాంట్రాక్టుదారుని వద్దనుండి జూనియర్- అసిస్టెంట్-ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కోట్లు సంపాదించడానికే మాజీ ఎమ్మెల్యే మల్లాడి అండదండలతో యానంలోనే ఉంటూబదిలీలు లేకుండా ఇంజనీర్లుగా పనిచేస్తున్నారా?..మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు చేతిలో ప్రభుత్వ కార్యాలయాల అధికారులు ప్రజలకు సేవకులా? మాజీ ఎమ్మెల్యే మల్లాడికి సేవకులా? ప్రజలుకట్టే పన్నులు ద్వారా ప్రభుత్వ అధికారులు నెలసరి-జీతం తీసుకుంటూ మల్లాడి కృష్ణారావు చేతులలో కీలుబొమ్మలాగా ఉంటున్నారే తప్ప, ప్రజల కోసం పనిచేయడం లేదని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే అధికారులు ఎవరైనాసరే ప్రతీ 3 సంవత్సరాల గత 25 సంవత్సరాల క్రితం యానం నియోజకవర్గాన్ని ఒక నియంతలా-ఏలి ప్రజలు సంక్షేమాలు చూడని మాజీఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు పుదుచ్చేరి మరియు యానంలో ఉన్న ప్రభుత్వ అధికారులను మరియు రాజకీయ నాయకులను మల్లాడి చెప్పుచేతల్లోకి వచ్చేలా రాజకీయ నాయకులతో,ప్రభుత్వ అధికారులతో మల్లాడి తప్పులుచేయించి దానిని వీడియో కెమెరాలలో బంధించి వాళ్లతో తప్పుడు పనులు చేయించి ఆ- అధికారులతో పాటు మల్లాడి కృష్ణారావు కోట్లకు పడగలేత్తాడని యానం మరియు పరిసర గ్రామాలలో గుసగుసలు వినిపిస్తున్నాయి. వివరాలలోకి వెళితే యానం ప్రజాపనుల శాఖ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు అండదండలతో మల్లాడి కృష్ణారావు ఏదిచెబితే అదిచేస్తూ సుమారు 34 సంవత్సరాలుగా బదిలీలులేకుండా జూనియర్ ఇంజనీర్ గా విధులు నిర్వహించిన పితాని భాస్కరరావు పదవీ-విరమణ రోజునే మధ్యాహ్నం అసిస్టెంట్ ఇంజనీర్ గా ఉత్తర్వులు రావడం,మళ్లీ 30 నిమిషాలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఉత్తర్వులు రావడం వెనుక ఆంతర్యం ఏమిటని వాపోతున్న యానం ప్రజలు.. యానం ప్రజాపనుల శాఖ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు విధులలో ఉండగా అతనిని రాజకీయ ఒత్తిళ్లతో మల్లాడి కృష్ణారావు సెలవు పెట్టేలాచేసి అదే పదవిలో పితాని భాస్కరరావుని కూర్చోబెట్టిన మల్లాడి కృష్ణారావే అని వాపోతున్న ప్రజలు.. పితాని భాస్కరరావు పై గతంలో పుదుచ్చేరి ఉన్నతాధికారులు-విజిలెన్స్ అధికారులకు ప్రజలు ఫిర్యాదులు చేశారని,పితాని భాస్కరరావుని కాపాడే పనిలో మల్లాడి కృష్ణారావు పితాని భాస్కరరావు పై ఎటువంటి కేసులు లేకుండా పదవి విరమణ రోజునే జూనియర్ ఇంజనీర్ నుండి అసిస్టెంట్ ఇంజనీర్ గా, మళ్లీ గంటలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పదవి రావడానికి సాధ్యం లేదని బహిరంగంగా చర్చించుకుంటున్న ప్రజలు-రాజకీయ విశ్లేషకులు...

## రాజంపేట మండలంలో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పర్యటనకు ఏర్పాట్లు పూర్తి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి సోమవారం రాజంపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో పర్యటించనున్నారు. ఆయన పర్యటనలో రాజంపేట పొందుర్తి, తలమడ్ల, శివాయిపల్లి, పెద్దపల్లి, ఆరేపల్లి, ఆరేపల్లి తండా గ్రామాలను సందర్శిస్తారు. ఈ సందర్భంగా పలు కుల సంఘాల భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరుగనున్నాయి. ఎమ్మెల్యే పర్యటన విజయవంతం కావాలని బీజేపీ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు ఐక్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. సంపత్ రెడ్డి మాట్లాడుతూ, అన్ని గ్రామాల్లో ప్రజలకు అవసరమైన వసతులు కల్పించేందుకు ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారు. ప్రతి కార్యకర్త, ప్రతి కుల సంఘ నాయకుడు సమన్వయం సాధించి పర్యటనను సఫలీకరించాలి, అని తెలిపారు. పాల్గొననున్న గ్రామస్థులు, నాయకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లను కొనసాగిస్తున్నారు.

## పి వి టి జి గ్రామాల్లో ప్రత్యామ్నాయ పాఠశాలలు ఏర్పాటు చేయాలి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు "ఇరవాడ దేవుడు "



**జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** ఏజెన్సీ ప్రాంతమైన అల్లూరి జిల్లాలో మారుమూల పివిటిజి గ్రామాల్లో ప్రత్యామ్నాయ పాఠశాలలు ఏర్పాటు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేవుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అల్లూరు జిల్లాలో పాడేరు రంపచోడవరం డివిజన్లో మారుమూల గ్రామాల్లో విద్య అందని ద్రాక్షగా మిగిలిందన్నారు దీంతో నిరక్షరాస్యత గ్రామాల్లో తాండవిస్తుందని తెలిపారు నిరక్షరాస్యము తగ్గించాలంటే మారుమూల గ్రామాల్లో 17 పిల్లలందరికీ నూతన ప్రత్యామ్నాయ పాఠశాలలు ఏర్పాటు చేసి విద్య వాలంటీర్లను నియమించాలన్నారు. దీంతో మన్యం మారుమూల గ్రామాల్లో అందరికీ అందుతుందని దీనిపై అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని ఆయన అభిప్రాయపడ్డారు

## అనధికార నాటు తుపాకీలు అప్పగించండి- ఎస్సై పి.రామారావు.



**గొలుగొండ జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గతంలో వేట కోసం ఉపయోగించిన నాటు తుపాకీలు (అనధికార తుపాకీలు) ప్రస్తుతం కలిగి ఉండటం చట్టవిరుద్ధమని గొలుగొండ పోలీస్ శాఖ కఠిన హెచ్చరిక జారీ చేసింది. ఈ తుపాకీలు ఎవరి వద్ద ఉన్నా వారు తక్షణమే ఐదు రోజుల్లోగా స్థానిక గొలుగొండ పోలీస్ స్టేషన్‌లో వాటిని అప్పగించాలని అధికారులు ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్సై పి. రామారావు మాట్లాడుతూ ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టవిరుద్ధ తుపాకీలు కలిగి ఉన్నవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.అలాగే ఇందులో విచారణ,క్రిమినల్ కేసుల నమోదు,జైలు శిక్ష వంటి పరిణామాలు కఠినంగా ఉండవచ్చని హెచ్చరించారు.ఈ ప్రకటన హెచ్చరికతో పాటు ప్రజలకు ఒక సువర్ణావకాశాన్ని కూడా అందిస్తోందని,స్వచ్ఛందంగా నాటు తుపాకీలను పోలీసులకు అప్పగిస్తే,చట్టపరమైన సమస్యల నుంచి తప్పించుకోవచ్చని ఆయన వెల్లడించారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ శాఖ ప్రజలను కోరింది.ప్రజల భద్రతను కాపాడటం,చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టడం ఈ చర్యల వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని గొలుగొండ పోలీస్ శాఖ తెలిపింది. మీ భద్రత మాకు ముఖ్యమని,ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండే గొలుగొండ పోలీస్" అని అధికారులు పేర్కొన్నారు.ఈ హెచ్చరికను ప్రజలు ముఖ్యమైన విషయంగా పరిగణించాలని,నిర్ణీత ఐదు రోజుల గడువులోగా నాటు తుపాకీలను పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని గొలుగొండ పోలీస్ శాఖ కోరుతోంది. ఈ చర్యలో భాగస్వామ్యం కావడం ద్వారా సురక్షిత సమాజ నిర్మాణం కొరకు దోహదం చేయాలని అధికారులు ప్రజలకు పిలుపునిచ్చారు.

## శ్రీ విజయలక్ష్మి దుర్గదేవి అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు



**కాత్రేనికోన జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** వారాహి నవరాత్రుల సందర్భంగా చింతలమెరకలోని శ్రీ విజయలక్ష్మి దుర్గాదేవికి ఆదివారం మహిళలచే సాముహిక కుంకుమ పూజలు జరిపించారు. ఆలయ అర్చకులు ఆకొండి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజ, పంచామృత అభిషేకం, కుంకుమ పూజ ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కుంకుమ పూజలో అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్ని అమ్మవారికి పూజలు చేసారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు.

## దాడిశెట్టి రాజా ను కలిసిన ముద్రగడ






**జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** వైసిపి జిల్లా అధ్యక్షులు మాజీమంత్రి దాడిశెట్టి రాజా ను రాజా నివాసంలో మాజీ మంత్రి పిఏసి కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు మర్యాదపూర్వకంగా కలిశారు బాబు ష్యూరిటీ గ్యారెంటీ మోసం జిల్లాలో నిర్వహించే కార్యక్రమాలపై చర్చ అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులపై చర్చించారు వైసీపీ పార్టీని బలోపేతం చేసే విధంగా పార్టీని ముందుకు తీసుకు వెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉండేలా కృషి చేసే విధంగా పార్టీని కష్టపడి సమన్వయంతో పనిచేసి రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ మోహన్ రెడ్డిని చేసేవరకు లక్ష్యంగా పనిచేద్దాం అన్నారు

## గ్రామాలలో సిద్ధంగా ఉన్న గ్రామ సింహాలు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో సిద్ధంగా ఉన్న గ్రామ సింహాలు ఆషాడ మాసం ప్రారంభంలో అకాల వర్షాలతో చందర్ ముందరగా ఉన్న తరుణంలో వీధుల్లో దర్శనమిస్తున్న వీధి కుక్కలు దీనితో వీధిలో ఎక్కువ కుక్కలు ఉండటం వల్ల పిల్లలు భయభ్రాంతు గురవుతున్నారు ఎక్కడపడితే అక్కడ కుక్కలు ఇష్టానుసారంగా తిరిగి మలవిసర్జనములు పోయడం వల్ల దుర్వాసన ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బంది గురవుతున్నారు రానున్న అత్త చెత్త కార్తిల్లో మరిన్ని వీధి కుక్కలు తిరిగి మలవిసర్జన వేయడం వల్ల దుర్వాసన వస్తాదని భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు

## ఉద్యోగ కల్పనలో దూసుకుపోతున్న ఎలక్ట్రానిక్స్ వచ్చే మూడేండ్లలో కోటి ఉద్యోగాలు



ఉద్యోగ కల్పనలో ఎలక్ట్రానిక్స్ రంగం దూసుకుపోతున్నది. వచ్చే మూడేండ్లలో ఈ రంగంలో 1.2 కోట్ల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయని టీమ్‌లీజ్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. వీరిలో 30 లక్షల మంది ప్రత్యక్షంగాను, మరో 90 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని పేర్కొంది. ప్రత్యక్షంగా ఉపాధి లభించనున్నవారిలో 10 లక్షల మంది ఇంజినీర్లు, 20 లక్షల మంది ఐటీఐ ప్రొఫెషనల్స్, 2 లక్షల మంది కృత్రిమ మేధస్సు, మెషిన్‌లెర్నింగ్, డాటా సైన్సెస్, నాన్-టెక్నికల్ విభాగానికి చెందిన 90 లక్షల మందికి ఉపాధి లభించనున్నది.

**ఇంకా చదవల్సిన వార్తలు**

**రిలయన్స్ చేతికి కార్కినోస్**

దేశీయ కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ సంస్థయైన ఆర్ఎస్‌బీవీఎల్ ..హెల్త్‌కేర్ టెక్నాలజీ సేవలను మరింత విస్తరించడంలో భాగంగా కార్కినోస్‌ను కొనుగోలు చేసింది. ఒప్పందం విలువ రూ.375 కోట్లు. జూలై 24, 2020లో ప్రారంభమైన కార్కినోస్..హెల్త్‌కేర్ టెక్నాలజీ సేవల్లో భాగంగా రోగ నిర్ధారణ, నిర్వహణ, అలాగే క్యాన్సర్‌ను ముందుగా గుర్తించే టెక్నాలజీ సేవలను అందిస్తున్నది. 2022-23 ఆర్థిక సంవత్సరానికిగాను సంస్థ టర్నోవర్ రూ.22 కోట్లుగా ఉన్నది. ప్రస్తుతం సంస్థ దేశవ్యాప్తంగా 60 ఆసుపత్రులతో ఒప్పందం కుదుర్చుకొని వైద్య సేవలు అందిస్తున్నది.

## ఫండ్లలో మహిళా ఇన్వెస్టర్ల జోరు ఏడాదిలో రెండున్నర రెట్లు పెరిగిన సంఖ్య



దేశీయ మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీలో మహిళా పెట్టుబడిదారులు భారీగా పెరుగుతున్నారు. ప్రస్తుత సంవత్సరంలో చిన్న, మధ్యస్థాయి నగరాల నుంచి అత్యధిక మంది మహిళలు ఫండ్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారని, గడిచిన ఏడాదికాలంలో వీరి సంఖ్య రెండున్నర రెట్లు పెరిగినట్లు ఆన్‌లైన్ బ్రోకరేజ్ సంస్థ గ్రోవ్ తెలిపింది. మహిళల్లో ఆర్థిక స్వావలంభన పెరుగుతున్నదని, ముఖ్యంగా పట్టణ, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలతోపాటు చిన్న స్థాయి నగరాల్లో సైతం 140 శాతం పెరిగిందని, దీంతో వీరు ఈక్విటీ మార్కెట్లతోపాటు ఎంఎఫ్ మార్కెట్లలో విరివిగా పెట్టుబడులు పెడుతున్నట్లు వెల్లడించింది. మిగతా రంగాలకు దూరంగా ఉంటున్న మహిళలు..ఈక్విటీ, ఫండ్లలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నట్లు, ఈ ఏడాది కోటి మందికి పైకి చేరుకున్నారని గ్రోవ్ కో-ఫౌండర్, సీఈవో లలిత్ కేశ్రా తెలిపారు. గడిచిన ఏడాదికాలంలో మెట్రో, టైర్-1,2,3 నగరాల్లో ఫండ్లలో పెట్టుబడులు పెట్టే మహిళలు 100 శాతం చొప్పున పెరిగారు. నగరాల వారీగా చూస్తే ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, పూణె, లక్నో, అహ్మదాబాద్, జైపూర్ వంటి మెట్రో నగరాల నుంచి అత్యధిక మంది మహిళలు మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేశారు. అలాగే పురుషుల కంటే సిప్‌లలో మహిళలు అత్యధికంగా పెట్టుబడులు పెట్టడం విశేషం. ఈ ఏడాది మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ ఏయూఎం రూ.17 లక్షల కోట్ల మేర పెరిగిందని ఆంఫీ తెలిపింది. డిసెంబర్ 2023లో రూ.50.79 లక్షల కోట్లుగా ఉన్న ఫండ్ ఆస్తుల విలువ ప్రస్తుతం రూ.68 లక్షల కోట్లకు చేరుకున్నది. అలాగే గత నెలలో దేశీయ స్టాక్ మార్కెట్లో కొత్తగా 42.76 లక్షల మంది చేరారు. అలాగే గడిచిన నాలుగేండ్లుగా ప్రతియేటా 3 కోట్ల డీమ్యాట్ ఖాతాలు ప్రారంభిస్తున్నారు.

## మూడేండ్లలో 1.2 కోట్ల ఎలక్ట్రానిక్స్ కొలువులు తేల్చేసిన టీం లీజ్



వచ్చే మూడేండ్లలో (2027 నాటికి) దేశంలో ఎలక్ట్రానిక్ రంగంలో 1.2 కోట్ల ఉద్యోగాలు లభిస్తాయని ఓ అధ్యయనం తెలిపింది. అందులో 30 లక్షలు ప్రత్యక్షంగా, 90 లక్షల ఉద్యోగాలు పరోక్షంగా లభిస్తాయని టీం లీజ్ డిగ్రీ అప్రంటిస్ షిప్ నివేదిక పేర్కొంది. ప్రత్యక్ష ఉద్యోగ నియామకాల్లో సుమారు పది లక్షల మంది ఇంజినీర్లు, 20 లక్షల మంది ఐటీఐ సర్టిఫైడ్ నిపుణులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్ రంగాల్లో నైపుణ్యం కలిగిన వారు రెండు లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. నాన్ టెక్నికల్ ఉద్యోగాల్లో 90 లక్షల మందికి పరోక్ష ఉపాధి లభిస్తుందని, తద్వారా దేశ ఆర్థిక వృద్ధికి తోడ్పాటునిస్తుందని టీం లీజ్ డిగ్రీ అప్రంటిస్ షిప్ నివేదిక పేర్కొంది. 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల విలువ గల ఉత్పత్తులను తయారు చేయాలని ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని చేదించాలని వచ్చే ఐదేండ్లలో ఎలక్ట్రానిక్స్ రంగం ఐదు రెట్లు తప్పనిసరిగా వృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. తద్వారా 400 బిలియన్ డాలర్ల విలువ గల ఉత్పత్తుల తయారీకి గల గ్యాప్ భర్తీ అవుతుందని అంచనా వేసింది. ప్రస్తుతం 101 బిలియన్ డాలర్ల విలువ గల మొబైల్ ఫోన్లు 43 శాతం, 12 శాతం చొప్పున కన్జూమర్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్, 11 శాతం ఎలక్ట్రానిక్ కాంపొనెంట్స్ తయారు చేస్తోంది ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ. వీటితోపాటు 8 శాతం ఆటో ఎలక్ట్రానిక్స్, మూడు శాతం ఎల్ఈడీ లైటింగ్, ఒక శాతం వేరబుల్స్ అండ్ ఇయరబుల్స్, ఒకశాతం పీసీబీఏస్ తయారు చేయాల్సి ఉంటుంది. త్వరితగతిన భారత్ ఎలక్ట్రానిక్ రంగం గ్లోబల్ ఎలక్ట్రానిక్ హబ్ గా అవతరిస్తోంది. గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ లో భారత్ వాటా 3.3 శాతం కాగా, విదేశాలకు 2022-23లో భారత్ వాణిజ్య ఎగుమతుల్లో 5.3 శాతం ఎలక్ట్రానిక్ ఉత్పత్తులేనని టీం లీజ్ డిగ్రీ అప్రెంటిస్ షిప్ చీఫ్ స్ట్రాటర్జీ ఆఫీసర్ సుమిత్ కుమార్ తెలిపారు.

## ఈ నెల 30న కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 30న సోమవారం ఉదయం 9-30 గంటలకు నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా meekosam.ap.gov.in లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునని, దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. ఉదయం 9-30 గంటలకు అధికారులందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నేడు నగరపాలకలో 'ప్రజా ఫిర్యాదుల' స్వీకరణ









**కర్నూల్ కార్పొరేషన్ జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ యస్.రవీంద్ర బాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి కార్యక్రమం ప్రారంభం అవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. నగర పరిధిలోని ప్రజలకు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సమస్యకు నిర్దేశిత గడువులోపు పరిష్కారం లభిస్తుందని, సమస్య పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు https://Meekosam.ap.gov.in నందు చూడవచ్చని పేర్కొన్నారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు












**కర్నూలు క్రైమ్ జూన్ 29 (అఖండ భూమి న్యూస్):** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి. కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## ఇన్వెస్టర్లకు లాభాల పంట బంగారం గోల్డ్ అండ్ సిల్వర్ ఈటీఎఫ్స్‌పై రిటర్న్స్ ఎంతో తెలుసా



బంగారం అన్నా, బంగారం ఆభరణాలు అన్నా, వెండి అన్నా భారతీయులకు ఎంతో ఇష్టం. పండుగలు, కుటుంబ వేడుకలు, ఇతర పర్వదినాల సందర్భంగా భారతీయ మహిళలు బంగారం కొనుగోలుకు మొగ్గుచూపుతుంటారు. వీలు కాకుంటే ఉన్న బంగారం ఆభరణాలే ధరించడానికి ఉత్సుకత ప్రదర్శిస్తుంటారు. రోజురోజుకు ద్రవ్యోల్బణం పెరిగిపోతున్న నేపథ్యంలో పెట్టుబడులకు ప్రత్యామ్నాయ మార్గంగా కూడా బంగారం నిలుస్తోంది. ఈ ఏడాది జనవరి ఒకటో తేదీన తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.63,870 పలికింది. శుక్రవారం దేశ రాజధాని ఢిల్లలో తులం బంగారం ధర రూ.79,200లకు చేరుకుంది. అంటే దాదాపు 24 శాతం బంగారం ధర పెరిగింది. ఇక కిలో వెండి ధర జనవరి ఒకటో తేదీన రూ.80 వేల వద్ద తచ్చాడితే శుక్రవారం రూ. 91,700 పలుకుతోంది. అంటే వెండి కొనుగోళ్లపై 16 శాతం రిటర్న్స్ లభిస్తున్నాయన్న మాట

**గోల్డ్ అండ్ సిల్వర్ ఈటీఎఫ్స్‌పై 20 శాతం రిటర్న్స్**

బంగారం దిగుమతులను నిరుత్సాహ పర్చడానికి కేంద్రం ఈటీఎఫ్ లు తీసుకొచ్చింది. ఫిజికల్ బంగారంతోపాటు డిజిటల్ బంగారంగా భావించే గోల్డ్ ఈటీఎఫ్‌ల్లో పెట్టుబడులపై ఇన్వెస్టర్లకు ఈ ఏడాది దాదాపు 20 శాతం రిటర్న్స్ అందించాయి. ఇక వెండి ఈటీఎఫ్స్ మీద 19.66 శాతం రిటర్న్స్ లభించాయి. వివిధ బ్యాంకులు, సంస్థలు నిర్వహించిన ఈ ఈటీఎఫ్ ఫండ్స్ 31 వరకూ ఉన్నాయి. గోల్డ్ ఈటీఎఫ్లల్లో అత్యధికంగా హెచ్డీఎఫ్సీ గోల్డ్ ఈటీఎఫ్ నుంచి 20.30 శాతం రిటర్న్స్ వస్తే, ఇన్వెస్కో ఇండియా గోల్డ్ ఈటీఎఫ్ 20.29 శాతం లాభాలు గడించి పెట్టింది. ఎస్బీఐ గోల్డ్ ఈటీఎఫ్ 19.94 శాతం, యాక్సిస్ గోల్డ్ ఈటీఎఫ్ కనిష్టంగా 19.66 శాతం రిటర్న్స్ మాత్రమే ఇన్వెస్టర్లకు అందించింది. ఇక 17 సిల్వర్ ఈటీఎఫ్ ల్లోనూ హెచ్డీఎఫ్సీ సిల్వర్ ఈటీఎఫ్ మొదటి వరుసలో నిలిచింది. హెచ్డీఎఫ్సీ సిల్వర్ ఈటీఎఫ్ లో పెట్టుబడులపై అత్యధికంగా 22.02 శాతం, నిప్పన్ ఇండియా సిల్వర్ ఈటీఎఫ్ 20.33 శాతం, యూటీఐ సిల్వర్ ఈటీఎఫ్ 18.46 శాతం రిటర్న్స్ అందించాయి. జాతీయంగా, అంతర్జాతీయంగా బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరల పెరుగుదలకు అనుగుణంగా ఈటీఎఫ్ విలువ కూడా పెరుగుతుంది.2023లో గోల్డ్ ఈటీఎఫ్ లు సరాసరి 13 శాతం రిటర్న్స్ అందిస్తే, సిల్వర్ ఈటీఎఫ్ ల నుంచి ఇన్వెస్టర్లు 4.17 శాతం లాభాలు సంపాదించారు.



## బ్యాంకింగ్, ఆటో షేర్ల దన్ను

బెంచ్‌మార్క్ ఇండెక్స్‌లైన బీఎసఈ సెన్సెక్స్, ఎన్ఎసఈ నిఫ్టీ శుక్రవారం బ్యాంకింగ్, ఆటోమొబైల్ షేర్ల దన్నుతో లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ 226.59 పాయింట్ల లాభంతో 78,699.07 పాయింట్ల వద్ద ముగియగా నిఫ్టీ 63.20 పాయింట్లు లాభపడి 23,813.40 పాయింట్ల వద్ద క్లోజైంది. వారం మొత్తానికి చూస్తే సెన్సెక్స్ 657.48 పాయింట్లు, నిఫ్టీ 225.90 పాయింట్ల మేరకు లాభపడింది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559